# కాలాన్ని జయిస్తూ నేను

కవిత్వం



జ్వలిత

# కాలాన్ని జయిస్తూ నేను

కవిత్వం

-జ్వలిత

నిరుపమ సంజన ప్రచురణలు
ఇం.నెం.15-21-130/2, బాలాజీ నగర్,
కూకట్ పల్లి, హైదరాబాద్ - 500 072




# నా గురించి నేనే

రాజమండ్రిలోనే ఒక బట్టలకొట్టుకు సన్నా నేనే కట్టేసుకున్న ప్రాణిని నేను. అది నా కవిత్వం కాదు. అసలు నాకు కవిత్వం రాయడం రాదు. కాని నేను నా పన్నెండు పదమూడవ ఏట నుండే సాహిత్యం చదవడం ప్రారంభించాను. అయితే 16వ ఏట నుండి జీవితాన్ని చదవడం మొదలెట్టాను. 1980 నుండి రాస్తున్నాను నాకోసమే.

'అయితే ఈ పుస్తకమేమిటి?' అని మీరడగవచ్చు. దానికి సమాధానం చెప్పేముందు ఒక విషయం చెప్తాను "ప్రకృతి శక్తి ఎదురైతే దానిని ఎదుర్కోడానికి రెండే మార్గాలు ఉన్నాయి. పరుగైన వైపు లేదా ఎదిరి వైపు." అని ఒక పాత సామెత. ధైర్యంతో జీవించడమంటే శక్తిని ఎదిరిస్తూ పట్టుకొని మనకు ఉపకరించేలా ఉపయోగించుకోవడం.

ఇప్పుడు ఈ పుస్తకమెందుకో చెప్తాను. ఇది ఒక బాధ, భయం, భ్రాంతి, ప్రయత్నం, ప్రయాస, కష్టం, తిరస్కారం, సుఖం, దుఃఖం, కల, కలయిక, పోరు, పోటీ, పలాయనం, పయనం... వెరసి మొత్తం నేను. ఈ నేను నా స్వంతం. ఈ నేను నేను మాత్రమే కాదు కంటికి కనిపించిన దుఃఖం. చెవికి వినిపించిన శోకం, మనసును కదిలించిన గాయం. గుండెను కోస్తున్న బాధ. "ఏడుస్తూ ఏడుస్తూ నేర్చుకున్న నవ్వులాంటి జీవితం" ఈ కవితా సంపుటి.

ఇక్కడ ఒక చిన్న కథ చెప్తాను. మీ అందరికీ తెలిసిందే కావచ్చు. "ఒక రైతు దగ్గరున్న రెండు గాడిదలలో ఏది మొండిదో తెలుసుకోవాలని 15 అడుగుల తాడుతో రెండింటినీ చెరో వైపు కట్టి 36 అడుగుల దూరంలో రెండు కుప్పల గడ్డిని పెట్టారు. ప్రతి గాడిద తనవైపున్న కుప్ప వైపు లాగుతుంది. లాగి, లాగి- లాగి- లాగి ఒకదానికొకటి ఊపిరి సలపకుండా చేసుకొని రెండూ చచ్చిపోయాయి".





ఆ గాడిదల్లానే నేనూ జీవితంలో ఎంతో విలువైన కాలాన్ని వ్యర్థ పరుచుకున్నాను. అయితే వాటికంటే భిన్నంగా బ్రతికేవున్నాను. మొండితనాన్ని నిరూపించుకున్నాను. (నా ఆలోచనలు, నా జీవన విధానం... ఇవి రెండు గాడిదలు)

ప్రపంచం నాకు ఎంతో నచ్చిన పాఠశాల, సమాజం నాకు నచ్చిన గురువు. అనేకమున్న జీవితం ఒక అత్యంత అద్భుతమయిన విచిత్ర ప్రయోగశాల, ప్రతిదినం పరిశోధనే...

పరిశోధనలో భాగంగా ఎన్నో పరిచయాలు, ఎన్నో అనుభవాలు, ఎన్నో అనుమానాలు, ఎన్నో అవమానాలు, ఎన్నో భయాలు.

అయితే అన్ని చేదు మింగిన పత్తకు చిన్న ఉండటం వల్ల చేదు కడుపులో బ్రతికే వుంటుంది. కాగా కొంచెం కొంచెంగా చేదును తింటూ చేదు కడుపులో పత్తి బ్రతికే ఉంటూ చివరికి. చేదు మాత్రం మారదు. నేను నక్షత్రం. భయమనే పెద్ద చేదు నన్ను మింగింది. ఇప్పుడు నాకు ఏ భయమూ లేదు.

నిర్భయంగా, నిర్భీతిగా సాగే ఈ జీవన యానంలో కళ్ళు స్పృశిస్తూ, చెవులు శోధిస్తూ, హృదయం స్పందిస్తూ, మెదడు మేల్కొనే ఉంటూ... నేను జీవించే ఉన్నాననటానికి ఋజువు ఈ పుస్తకం. నేను ఇంకో జీవితము అనుభవిస్తున్నాను రెండో జీవితాన్ని ప్రారంభించాను. ప్రపంచమంతా ఇప్పుడు నాకొక వింత పాఠశాల.

నాకు నేను కొంత చేశాను. చేతిలో పుస్తకాన్ని పట్టుకున్న మీరు చెప్పాలి నేను చేసిందేమిటో.

సెలవు ఇప్పటికి. అయిపోవలసిన కాలం ఇంకా ఉంది కదా.

కొత్తగూడెం
10-08-2007

— జ్యోతి

# నాతోపాటు ఎందరో...

నాకు జన్మనిచ్చి నాకో అస్తిత్వం కలిగించిన నాతండ్రి బ్రహ్మయ్య, తల్లి ఈశ్వరమ్మకు నా జీవితంలో నిజమయిన భాగస్వామి అయిన నా భర్త జనార్దనరావుగారికి, నా అత్తామామలు మాణిక్యమ్మ, రాఘవయ్యగార్లకు. దేవుడి ఆశీర్వాదాలయిన నా కూతురు దివ్యకు, కుమారుడు చైతన్యకు, వారికి బోనస్‌లయిన వారి జీవిత భాగస్వాములకు, కోడలిగా వచ్చి స్నేహితురాలయిన పద్మినికి, నాకు అద్భుత వరమయిన మనుమరాలు 'సంజన'కు, నా తోబుట్టువులైన సరళకుమారి, శ్రీనివాస్‌లకు.

ప్రతి అక్షరానికి ప్రోత్సాహమై ఒక్కొక్క కవితకు ఒక్కొక్కరు ప్రథమ పాఠకులుగా నిలిచిన నా మిత్రబృందానికి, సహ ఉద్యోగులకు

ఈ సంపుటి రూపు దాల్చటానికి వెనుక వుండి, వెన్నుదన్నయిన గురువుగారు, ప్రముఖ కవి రామా చంద్రమౌళి గారికి,

మొదటిసారి కథను ప్రచురించి బహుమతికూడా యిచ్చి ప్రోత్సహించిన 'రూపిణి' త్రైమాస పత్రిక, నా కవితలు ప్రచురించిన ఆంధ్రజ్యోతి, నవ్య పత్రికలకు, కౌముది, తెలుగు పీపుల్, ప్రజాకళా ఆర్ట్, ఆన్‌లైన్ పత్రికలకు కృతజ్ఞతలు.

– ద్యుతిత

డా. విజయకుమారి దెంచనాల
M.A., M.Ed., M.Sc (Psy), L.L.B.
పారా లీగల్ వాలంటీర్, ఫామిలి కౌన్సిల్ మెంబర్



# కవితాక్రమం


| క్ర.సం. | | పేజి నెం. |
|---|---|---|
| 1. | నల్లాన్ని జాతుల అరిచి | 1 |
| 2. | సుదీర్ఘ హత్య | 4 |
| 3. | స్వంతరక్తంలో పరాయితనం | 5 |
| 4. | కార్పొరేట్ దాంపత్యం | 6 |
| 5. | అరువుకు కన్నీకటి | 8 |
| 6. | వంధ్యత్వం | 10 |
| 7. | పటిపెలరాళ్ళు | 12 |
| 8. | పూజారుల అవసరం | 14 |
| 9. | తెల్లెడు పొరలు | 16 |
| 10. | మరణంలో జీవించు | 18 |
| 11. | వర్షమండలి | 20 |
| 12. | ఎమర్జెన్సీ | 21 |
| 13. | అంధాలకు వెలుగుతున్న కలాలు | 22 |
| 14. | మౌనం | 23 |
| 15. | ఆమె – ఆకాశం | 25 |
| 16. | అవిశ్వర్య అది | 26 |
| 17. | కొత్తదారి పయనం | 27 |
| 18. | ఒత్తుల ప్రేక్షకులు | 29 |
| 19. | గాంధీగారి కోతులు | 31 |
| 20. | అక్షరంగానే జీవిస్తా | 32 |
| 21. | పవమాలికలు | 34 |
| 22. | మృత్యుద్వారం | 36 |
| 23. | జతమ్మ – జతువు | 38 |
| 24. | వేస్తవా | 40 |
| 25. | స్మృతి సంపద | 41 |
| 26. | గాలుల హోరవ | 43 |
| 27. | చదవాలని వుంది | 44 |
| 28. | ఊహామృతం | 45 |
| 29. | ప్రాణాల ప్రవాహనం | 46 |
| 30. | మనమంతా ఎంత | 48 |
| 31. | మనోరాగం | 49 |
| 32. | సంతోషమది ఎవరు తేవాలి | 50 |

33. విషా 51
34. మరుపురం 53
35. నాలో నేను 55
36. తల్లి 57
37. నా పాలిట వరమివ్వాలి 59
38. అద్భుతాల ఆవరణం 61
39. తిరోగమనం 63
40. కాలాన్ని జయిస్తూ నేను 64
41. అందమైన అర్థం 66
42. స్వర్గం 68
43. బాలల దినోత్సవం 69
44. ఏదైనా ఎవరైనా 71
45. వసంతాలా ఎందుకో 72
46. వంద/వంద్య? 74
47. ఒక సూర్యం - ఎన్నో కిరణాలు 76
48. కన్న పరిపూర్ణలోకాల.. 78
49. దేవున్ని మనసుతో ధరించినపుడు 79
50. సృష్టిప్రారంభం - ముగింపు 81
51. ప్రశ్నేమి అవసరం..? 83





## 1. నన్నున్న లోకం అడవి

కొండను దాటి తొర్రలు నేను లేస్తే
కొలమించి నా అత్త ఉలికే
కొండలను కప్పుకు అమ్మ నమ్మకు పొగడితే
మండల దుమ్ములు అయ్యోరమ్మలందరు
'ఒక్కడి పెళ్ళాడితే
నలుగురి అక్కలారతన్నట్లు'
అన్న నా అయ్య మాట
నా అమ్మను తాలింపుల్ని దేసింది

మంగాడి పక్షం నే తెస్తే
ఎండి నందన ఎముక కరిపింది
ఎండి పూలను కాళ్ళ నే కాల్చి
ఎండి ఆకులను నూరి కొట్టి
దాస్త్రరంపాసిని అగ్నిబెట్టిగం
పెరో పక్క మేం ఆయి
నా పనుపులో కొత్త
పొద్దు గూళ్ళ నా తండ్రి
పోయి తన్నుల్ల తాగునట్టు
అయింపెట్టక, తాగించుతో పెండ్లక
అనాదులా పోతు తెచ్చి పెరపోయిన

పత్తి పొలాలతో
మెత్తగా మట్టి కొట్టి
చిత్త చేనులో పిచ్చి కొల్ల
పట్టేసిన పత్తి
అందమైన పర్వాల తాకిడా
పెత్త, మట్టి, మంచి, రాళ్ళ

సంతల బేరమాడేదాక నేం ఉన్నా
చక్రం తిప్పినందుకే రెక్కలిరిగినయంటి
ఎండల కుండలమ్మిన అమ్మ
కుమ్మరి వాముల వాకిట్లోనే
తెల్ల మొగమేసింది
అష్టకష్టాలతో చదివించలేం
ఆర్థాకలితో పెంచి ఓ అయ్య చేతిల పెట్టాలె
అంతే పరువు నిలుపుకుందుకు
పాడి పని చెయ్యనీక
అమ్మ కొంగు దాటుంగ కదిలినం
పని మానెయ్ నువ్వు చేయాలంటె
పయిలమని చెప్పినట్టుండేది
పైసలీమని అడిగినట్టుండేది

వేన్నీళ్లను చన్నీళ్లోలెగ నౌకరి మొదలెట్టి
చివరాఖరికి పానం నిలవనీక
జీవనాధారం నేనయినంక
'అయ్య కిష్టం లేనిది
నీకెందుకు తాగుతవ్
అని కొరుకతరగ అట్టి
నే నీళ్ళు తాగేతేనే కదా నీకు పాలిచ్చేది
ఏం చెయ్యను మొరపెట్టింది
పావపామోరె తెగినవాడె
పెరుగడం నేర్చుకున్నదాన్ని
తల్లి తొక్కె తెంపినప్పుడల్ల
పెరుగుతనేవున్న.....
పడ్డ ప్రతిసారీ లేస్తనేవున్న
నే చస్తనేవున్న.....

కన్నందుకు నువ్వు నాకేం చేసినవ్
అని కన్న బిడ్డ అడిగితే
పిల్లోలె కూనల పోటు కర్చుకొని



అద్దె యింట్లయ్యెట్లు తిరిగిన
సాలేడు బొట్లమ్మినట్టు
అరుపులు తెచ్చి అట్లమ్మిన
"గర్జాచ్చె కోడి పిల్లాట" నిత్యం ఆడి
రెక్కల కింద దాచిన
గద్దలతో పోరాడిన
నీళ్ళ కోసం, నీడ కోసం
కూటి కోసం, కూలికోసం
ఎలుకోలె ఎలుగు వెంట, కలుగు వెంట
పోరు చేసిన

మగతనం విర్రవీగి
నన్ను తిరుగులేకుంటే
నన్ను కూలిదాన్ని చేసిందెవరు?
కొలిమిల ఖర్చు, కుమ్మరి కుండలు
చీర ముక్కలు...
చివరికి నా చిలుక పలుకులమ్మినపుడు
నేనేదిదాన్ని? ఆడదాన్ని కాదా?
మీకు ఆస్తులతో, అస్తికలతో
అస్తిత్వంతో ఆకారాన్నిచ్చి అర్పిస్తుంది
నేనే...

అయ్యో ! నేనే కారకా నీ అమ్మను
తల నేలకేసి నా ముందుకొస్తే
పోలిస్తివి, దాలిస్తివి
నీ దోస్తీతో, నీ పెళ్ళాంతో, నీ బిడ్డతో
ఊసులాడేప్పుడు...
నా బిడ్డవ్ నువ్వని మరిస్తెట్లా?

***

'ఆంధ్రజ్యోతి' దినపత్రిక 'వివిధ'
తేది : 16-07-2007

## 2. సుదీర్ఘ హత్య

ద్వేషించడం దీర్ఘకాలం సాగే ఆత్మహత్య
మోసం చేయడం, భ్రమపెట్టడం సుదీర్ఘకాలం కొనసాగే హత్య
రక్తం రాదు, గాయం కనపడదు
నరకయాతన, మరణవేదన
హృదయక్షేత్రాన్ని స్నేహమనే నాగలితో దున్ని
ప్రేమ జలంతో తడుపుతున్నాను
నమ్మడం, అభిమానించడం, ఆరాధించడం, పంచడం ద్వారా
పెంచుకోడం మాత్రమే తెలుసు నాకు
'ప్రేమించడమే' నాకు తెలిసిన విద్య
నమ్మడం – నా బలహీనత
నమ్మడం – నా వ్యసనం
నమ్మకపు గింజలు నాటితే
అనుమానపు మొలకలొస్తున్నాయి
అవమానపు పూలు పూసి
వేదన పంటగా పండుతోంది
మానవత్వపు దేహను
వంచన పురుగులా తొలుస్తోంది
మృత్యుభయాన్ని భుజాలపై మోస్తున్నపుడు
చావుకు బతుకుకు తేడా ఏది?

అర్థంకాగా నా మనసుకు
ఒక కుబుసాన్ని తొడుక్కొని
అత్యవసరంగా గరళాన్ని కక్కాలి
అది నీకు ఔషధమై రోగం కుదర్చాలి
అమృతంలా నిన్ను 'అమరం' చెయ్యాలి –

***



## 3. స్వంతరక్తంలో పరాయితనం

రాయి తగిలిన అద్దంలా కాపురాలు ముక్కలవుతున్నాయి
ముక్క ముక్కలో వికృతరూపాలు
వికటాట్టహాసపు ధ్వనులు
రక్షణ వలయమవ్వాల్సిన రక్తబంధాలు
స్వార్థపు రంగులు అద్దుకుంటున్నాయి

కుటుంబమంతా అందమే, మరి వికృతమెక్కడిది
దర్పణంలా ప్రతిబింబించాల్సిన సమయం
కటకంలా వక్రీభవనమేమిటి?
రాతి తాకిడికి అద్దం ముక్కలయ్యిందా !
అదృశ్యపు దెబ్బలకు హృదయం పగుళ్ళు వారిందా !
రాయినేనే, కటకంనేనే, దర్పణం నేనే ఐతే
గుండె కవాటానికి అడ్డుపడేదేమిటి
కంటికి స్వార్థపు పొరల శేషం
స్వంతరక్తంలో పరాయితనం
కుటుంబ బంధాలకు పోగులు సన్నబడ్డాయి
మానవ సంబంధాలు పలుచబడ్డాయి
వట్టిపోయిన గోవులు కబేళాలకు
బ్రతికి వున్న బంధాలు వృద్ధాశ్రమాలకు.. అంతే–

***

## 4. కార్పొరేట్ దాంపత్యం

మనిషిని మనిషిగా బతకనివ్వని
అదృశ్య మాయాజాలం
కుడి చేత ఇచ్చి ఎడం చేత లాక్కుంటుంది
ముత్యాలా వర్షించే మాయాజలం
సూర్యుడు లేకుండానే ఆవిరైపోతుంది
ఎటునుండి వచ్చి ఎటు పోతుందో తెలియని స్వర్గానందం...

బలుపో వాపో తెలియనివ్వని ఆర్థిక లబ్ధి
సుఖాల, విలాసాల రాయితీలు
కుటుంబ గోడలకు బీటలు వేస్తూ
మానవతానుబంధాలపై
మార్మిక కుట్రలు..

మనకు తెలియకుండానే మనం మాయమౌతూ
అమ్మా నాన్నలు లేని, రాలేని
పబ్బు, క్లబ్బుల వారాంతపు సరదాలు
నాగరికత పరదా మాటున
"న్యూక్లియర్" కుటుంబాలకు అవార్డులు
"డేటింగ్ అలవెన్స్"తో వ్యభిచారానికి రివార్డులు
"కాల్ సెంటర్" ఉద్యోగంలో కాలం, విలువలతో పని ఏమిటి?

సూర్యచంద్రుల కాపురం - రాత్రింబవళ్ళ స్నేహం
నాకు సూర్యోదయంతో బతుకు తెరువు
నీకు చంద్రోదయంతో సుఖం కరువు
దాంపత్యానుబంధం అమావాస్య కారుచీకటి
కోరికలను కంట్రోల్ చేసే "రిమోట్" బహుళకంపెనీవశం

గొర్రె బలిస్తే గొల్లోడికి లాభం



గ్లోబలైజేషన్‌లో విలాసాల ప్రలోభం
ఇహం భార్యాత్వం, ఇహము భర్తృత్వం కాని
మనసుకు ముసుగేసిన శరీరాల స్నేహం
మది పొక్కిలి చేసుకోడానికి
'కంప్యూటర్' బాస్ పనికిరాడు.
మంచిపై ఇచ్ఛకు కరువు
సంఘంలో విలువలకు కరువు
ఆనందానికి కొత్తర్థాలు చెప్పే పబ్బులతో బరువు
"పెట్ సెంటర్" వాళ్ళ ఆకలి తీర్చుకోటానికి

తెల్ల తోడేళ్ళు దేశ సంపదను కొల్లగొట్టే క్రమం
ప్రపంచీకరణ మాటున తెలివి తేటలను దోచుకుంటూ
సంస్కృతీ సంప్రదాయాలపై గుమ్మరించిన వల్లకాడు
అందాల పోటీల్లో మన ముఖాన చల్లిన తెల్ల బురద.

పెళ్ళిళ్ళ ఉత్సవాలు, తాతల ఆటలు
పాలు, పురిటాల సంబరాలు
జ్ఞాపకాలలో స్వప్న శకలాలు

తాతలు, చిన్నాన్నలు, మేనత్తలు
"గెట్ టుగెదర్" లో వ్యక్తమైన బంధుత్వం
కంటికి కనిపించని ఒంటరితనం
జనారణ్యం మధ్య ఏకాంతపు భూతం
మనసు చుట్టూ రకరకాల గోడలు
శరీరాకృతిలో వికారత్వపు "ఒబేసిటీ"
పెంచి పోషించుకుంటున్న విష సంస్కృతి

స్వంత వారిలో పరాయితనం
అవసరాల అవకాశాలలో ప్రేమతనం
నేను ... ఒక నేనుగా
నీవు ... ఒక నీవుగా మిగిలి
'మనం' కాలేని దాంపత్యం

***

## 5. అరువుకు కన్నీకటి

మనిషి బుద్ధికి చెదలు పట్టినట్లు
మానవత్వపు మెట్లకు పాకురుపట్టినట్లు
దారాల్నుండి పీలుకు పోయిన నమ్మకాలు
మసీదుల్లో, మందిరాల్లో అసహాయపు పావురాళ్ళు
శాంతివో, మూర్ఖమో, అసమర్థమో
ప్రతిసారీ ఎక్కడెక్కడో నమ్మక ద్రోహంలా
బాంబు పేలుతూనే వుంది

గుక్క పట్టిన పిల్లవాడిని ఏమార్చేందుకు
చప్పట్లు కొట్టినట్లు
పట్టించుకోని తల్లి కోసం
కాళ్ళు నేలకు కొట్టినట్లు
మాట వినిపించుకోని భర్తపై కోపం
వంట పాత్రలై మోగినట్లు
సీరియల్లో మునిగిన భార్యపై
తలుపు విసిరి కొట్టినట్లు
ప్రజల దృష్టి మరల్చే ప్రభుత్వంలా
మనలను చీలపెట్టే మతంలా
జనాలకు సుత్తిపెట్టే దానవుల్లా
అప్పుడప్పుడు యింటి దొంగలా
బాంబు పేలుతూనే ఉంది
అమాయకులు బలి అవుతున్నారు



బస్సులు కాల్చబడుతున్నాయి
మసీదుకు దెబ్బ తగలగానే
మందిరం 'అల్లా' అంటూంది
కోవెల దెబ్బ తింటే
మసీదు 'అయ్యో' అంటూంది
యిద్దరికి కలిపి తలగోపం పెట్టిందెవరు
అల్లా ఆలకించడం లేదా - దైవం ఆలకించడం లేదా
పత్రికలు మసిపూస్తున్నాయి – ప్రజలకు బాధ మిగుల్తోంది
అదృశ్య శత్రువును వెతకడంలో – నే 'ముక్కంటి' నౌతా
దేవరా నీ కన్నీకటి అరువిస్తావా?
ఇంద్రునిలా శరీరమంతా కన్నులు నేనౌతా

***

(మక్కామసీదులో 18-06-07 న జరిగిన బాంబు ప్రేలుడు సంఘటనపై)

## 6. వంధ్యత్వం

సగటుది సామాన్యమయినది నా మనసు
నా బలం, బలహీనత కూడా నా మనసే
వర్జీనియా టెక్ అయినా విజయవాడయినా
శ్రీలక్ష్మయినా - లక్ష్మీ సుజాతయినా
ప్రేమ హింసారూపమెత్తింది ఆమ్లాలను అస్త్రపరంపరలేరనో

టెర్రరిస్ట్ షాలో ఆత్మాహంకారం ముందు
ఉదారత్వం విశాల పసిఫిక్ మహాసంద్రంలా ప్రదర్శించి
వైరస్ అవగాహన సరస్సులో ఆ వైత్యపు ముద్దలేంటి
ఆంధ్రలో సంతోషమయినా పరదేశంలో మరో చోట అయినా
హంతకులు ఆకాశంలో నుండి ఊడిపడ్డారా

ధృతరాష్ట్రునిలా, పుట్టుగుడ్డి కాదు గదా మనం
గాంధారిలా ఆపాదించుకున్న అంధత్వం మనది
యిందుకు లింగభేదం లేదు
చూపుతో కాదు మనసుతో మసలెందుకులే అని ఉపేక్ష

తిరుపతి ప్రసాదంలా మన ప్రేమలను
ఐ లవ్ యు రా అంటూ ఎస్.ఎమ్.ఎస్.ల్లో
ఎందరికయినా ప్రేమను పంచే స్వేచ్ఛ మనకుంటే
మన బుద్ధి ఆమీబాలా అనుక్షణం మారుతుంటే
ఆక్టపస్‌లా అన్నివైపులా నేటమనదే
వైరస్‌తో పాటు హింసను పెంచే వటవృక్షాలు మనమే

ముద్దుల శిల్పా రిచర్డ్‌ల ప్రహసనానికి మీడియాల ప్రాధాన్యత
వలస జీవుల హత్యలపై వెలుగు చూడని ఉదంతాలపై



వెలికి తీయడానికి ఎందుకు వంధ్యత్వం
నాలుగు గోడల మధ్య తలలెత్తే చిరుమొలకలు
సామాజిక హింస రూపుదాల్చటంలో మన పాత్ర ఎంత?
సరసాదేవి గుడికి రాయినంటూ
ఏ కొండలను పిండి చేయాలని
నైతిక విలువల పతనంలో మనమెంత?

వెలుగుతున్న భారతంలా
పొడవునా ఎగురుతున్న జెండాలా
మన మనసులు ఘనీభవించి
చితికినా చెదిరినా ఏమీపట్టని
స్థితప్రజ్ఞత పొంది, మనది కాదులే
అనుకుంటే సరిపోదు....

***

[illegible]
జూన్ 2007

## 7. వడిసెలరాళ్ళు

పాలకంకులపై పైరుమిట్టల అత్యాచారం
గుండె గోడల నిండా దిగ్గొట్టబడుతున్న అయిష్టపు చిత్రపటాలు
సమస్యల దిగుడు బావుల్లోకి
రాకపోకలు ఆశల ఖాళీ కడవతో
అనుభవాల చెత్తనూడుస్తూ, కాలుస్తూ
బలిసిపోతున్న అగ్నిగుండం
తూర్పు దిశన ప్రసవ వేదన ప్రతిదినం
విప్లవ కాంతులను విరజిమ్ముతున్న రుధిరం
మృత్యువుకు తప్పని బలత్కారం
ఆత్మహత్యా ప్రయత్నం
విశ్వాన్ని విషపూరితం చేసే
అంధ విశ్వాసపు వీచికలు
అత్యాశల రెక్కలతో విహాయసపు విహాగం
ఇంద్రధనస్సు రంగులను తప్పులెన్నుతూ
కాలచక్రపు ముళ్ళు మొండి మొండిగా
అనంతానంత అరికాళ్ళకు గుచ్చుకొని
చట్టాల చట్రాలకు కొత్త మేకులు ఎన్నికొట్టినా
జరిగిపోతున్న నేరాలు, హింసలు
గట్టిగా మూరలేని కట్టుబోతులు
పళ్ళూడగొట్టబడిన మంత్రగత్తెలు
పాలకంకులు యికపై



వడిసెల విసరటం నేర్చుకోవాలి
గుండెగోడలు అయిష్టాలను పెచ్చుల్లా రాల్చేయాలి
మేకులూడదీసి.....
మృత్యుభయాన్ని పాతగొట్టి
జీవితపు అమృతాన్ని పట్టుపట్టడానికి
తెగువను చుట్టుకొన్న అతివలు కావాలి
బలవంతంగా అబలను చేసినందుకు
ఓటమి రాళ్ళను వడిసెలతో విసరడానికి-

***

[illegible]
... 2007

## 8. పునాదులు అవసరం

జీవితం అసిధార వ్రతం
నిత్యం సుడిగుండాల అమృతం
పరిష్కారాల ఆవిష్కరణల కలవరింపులు
శ్మశాన వైరాగ్యపు పలకరింతలు

నీ స్మృతుల దర్పణాల ప్రతిబింబాలు
అక్షర అక్షౌహిణీ చిత్రాల ఆరంభాలు
నీ చుట్టూ కనిపించని నిలువెత్తు గోడలు
నీ నుండి విడివడి నిను వెలిగించే నీడలు

ప్రతినిత్యం ప్రతిక్షణం పరీక్షల పరిష్వంగం
బ్రతకడమే తప్పనిసరిగా అనిపించినపుడు
ఏ బ్రహ్మకో తెల్పని మనోవిహంగం
రెక్కతెగిన ప్రతిసారి మరోలా మొలవడానికి బల్లితోక కాదు గదా

స్వసంఘర్షణలో మనోనేత్రం మూతపడి
నీకేం కావాలో నీకు తెలియనపుడు
ప్రపంచానికి ఏంకావాలో తెలిసేలా
రవికాంచనిది కాంచవలసిన బాధ్యత నీది
ఎన్కౌంటర్లకు సాక్ష్యానివి – మందుపాతర్లకు మంత్రానివి
ఉద్యమాలకు ఊపిరివి – ఎన్నో తెలని



వాల్మీకికి, వ్యాసునికి వారసురాలివి
కాళిదాసు కవిత్వానికి తోడిస్తున్న పైత్యానికి ఆనకట్టవి

పేరు మరిచిన ఊగవలె ఊంకారం పాడితే
స్మృతిసముద్ధరించే ఓంకారావిర్భావం ఏది
పురిటి నొప్పులలో ప్రతిక్షణం మరణించు
మరుక్షణం జీవించే మరో జననమే నీవు
నీలో వైరాగ్యం దేశభవితకు దౌర్భాగ్యం
నీలో అలసత్వం సాంస్కృతిక బానిసత్వం
మండే మనసుకు ఆజ్యం అందించి
మనిషినే కాలంగా నిర్మించే యుగాదులకు పునాది నీవే

***

## 9. జిల్లేడు పొరలు

గొర్లకాడ ఎల్లేడు చెప్పిండు
గోలీలాడే ఎల్లిగాడు చెప్పిండు
ఈతకాడ ఈరిగాడు చెప్పిండు
గొర్లకాసే మల్లిగాడు చెప్పిండు
గుడికాడి ఫాదర్, బడిలపంతులోరు.. అందరు చెప్పిండ్రు

మంచినీళ్ళ చెలిమెకాడి కాంతక్క
చింతచిగురు కోసేకాడ రామక్క
బట్టలుతికే కాడ కనకాడిప
చేపల యిల్లు పట్టుకుని చెప్తనేవున్నా
మోదుగాకు కోసేకాడ చిల్లమ్మ
తునికాకు దూసేకాడ మల్లమ్మ
యిస్తర్లేస్కే కాడ మారవ్వ
పిడకలేసేకాడ సూరవ్వ ... పిల్లకు చెప్పినట్లు చెప్పిన్రు

మామిడితోటకు కావలున్న కాశీగాడు
చెక్క తెప్ప చెక్కే చెలమయ్య
మంగలి మాదోజు, చాకలి చెర్విగాడు
కుమ్మరి కుంటోడు గుచ్చి గుచ్చి చెప్పిండ్రు

గుడిమెట్ల కాడి గుడ్డోడు
సంతకాడి చెవిటోడు
నోరున్న ప్రతోళ్లు చెప్తనే వున్నరు
భద్రం పోల్లా అని, జరభద్రం పోరీ
పయిలం బిడ్డా... ఎట్లెట్లనో చెప్పిన్రు
మొదట్ల యిసపద్దయి – సప్తేతే కాలే



తర్వాత యిసపద్దా కనపడక్లే కదా అనుకున్నా
ఆ తర్వాత ఈసపద్దా కసపద్దా కొంచాయించలే
నా కళ్ళకు పసితనంలోనే శుక్లాలు ముసిరినయి
నా చెవుల పరువుతనపు జిల్లేళ్ళు మొలిచినయి
నా మెదడుకు పక్షవాతమొచ్చింది
నాతోలు మందమెక్కింది
జిల్లేడుపూల నవ్వులు చూసి మల్లెలని భ్రమసిన
బొమ్మజెముళ్ళు చూసి గులాబి పొదలనుకున్న
నాలి చెట్ల విషం తెల్వక మోదుగు పూలని ముడిసిన
నీ దోస్తాని నాకు కావాలంటే
వసేందో తెల్వని నేను నిజమన్కున్న
గప్పుడు మరిపండు చిరమచి
మందారంతా రక్తమోడుతుంటే
ఏతలకు కూడ కటోల్లై
కయితలల్లుడమంటె
కలం కదుల్తలే
కండ్లు కమ్ముతున్నయి. ఈతబాయిలోకె
చేతులు కాలినంక ఆకులెరుకుడెందుకు
ఎయిడ్స్ వచ్చినంక ఏడ్సుడెందుకు
ఆర జనం చెప్పేదెంతో వినుండ్రి
యిన్నా, మనసుకెక్కిచ్చుకోండ్రి
యింతకన్న ఏం చెప్పను
చెప్పినోడు యినలైతి...!

***

# 10. మరణంలో జీవించు

నేను ఆకాశం - నీవు భూమి
నేను లేని నీవు అసంపూర్ణం
నాలో జ్వలిస్తున్న జ్వాలకు
నారసత్వంకోసం అన్వేషణ నాప్రేమ
ప్రేమించడం ప్రేమించబడడం మిథ్య
అన్నీ అనుబంధాలు అబద్ధాలు, అవి అవసరాలు
నన్ను ప్రేమించడమనేది...
నాలోని శోకాలను రమించడం
నాలోకాలలో భ్రమించడం
నా మూలాలలో జీవించడం
నా సముద్రంలో ప్రవహించడం
నా ఆశయాలను ఆదరించడం
నా ఆనందాన్ని అనుభవించడం
నా ద్వేషాన్ని ద్వేషించడం
నా కలలను ఆవిష్కరించడం
నా కళలను పోషించడం
నా ప్రపంచాన్ని అలంకరించడం
నా ఆశలను సాక్షాత్కరించడం
కనురెప్పల మాటున కూడా కళ్ల లేకుండా
పచ్చిగానైనా నిర్భయంగా స్వచ్ఛంగా జీవించడం
నా అశ్రువులలో అరక్షణమయినా అర్థమవడం
ఆర్తిగా, అస్పష్టంగా, ఆహ్వానించడం
నాతో జీవితమే కాదు మరణంలో కూడ జీవించడం
ఇందులో ఏదీ సాధ్యం కానపుడు అంతా నటించడం
వీక్షిస్తున్నట్లు, కాంక్షిస్తున్నట్లు, ప్రేమిస్తున్నట్లు



క్రీడిస్తున్నట్లు, జీవిస్తున్నట్లు సాధ్యాసాధ్యమయిన
రణాలు, పారితాలాల ప్రస్తావన ఉండదు
పరామర్శలు, స్పర్శలు, సమర్థనలు అన్నీ నటనలే
ఇంత వింత నాటకంలో
జీవించడానికి కారణం కోసం
చావడానికి అవకాశం కోసం
ఆనందించడానికి ఆనువుకోసం
జీవితాన్ని నటిస్తూ... జీవిస్తున్నట్లు నటిస్తూ...
జీవనానికి కారణాన్ని నటిస్తూ...
ఆనందాన్ని నటిస్తూ... ఆక్రోశాన్ని నటిస్తూ
ఆక్రందనను నటిస్తూ...
మరణంలాంటి మరింత ప్రియమైనది
మరొకటి లేనట్లు నటించడం..

***

## 11. వర్షసుందరి

వర్షసుందరి వయ్యారాలు పోతోంది
సంధ్యోషస్సుల్లో తుషార సుందరి అందించే నిషాలా
నవ వధువు తలపటాయింపు నడకలా మొదలయింది వాన
ఆకాశం చెమ్మగిల్లినట్లు చిరు చినుకులు పలకరిస్తున్నాయి
మొక్కలు మోడుల్లా మాడుతున్న తరుణం
అమృతవర్షం కురిసింది ఆకాశం
ఏతాలతో పగుళ్ళు వారిన మాగాడి గుండెల రైతు
వానకు తడిసి ముద్దవుతున్నారు
నాని సుద్దవుతున్నారు
మైనంలా కరిగిన రేగడి అందరికీ ఆప్యాయంగా హత్తుకుంటుంది

కొత్తకోడలి అలకలా చిత్రంగా వుంది వాన
పాత వానే అయినా కొత్త చీరకట్టిన వర్షధార తళుకులు
చినుకులతో కాంతి చింది వెలుగు తునకలు పంచింది
కోపిష్టి ఇల్లాలి కొట్లాటలా ఉరిమింది ఆకాశం
అందంగా ఆనందిస్తున్న పూలకిరీటాల చెట్లు
పిడుగుపాటుకు ఉలిక్కిపడి పూరేకులు రాల్చాయి
రాదప్పు యింటాయనలా ఆకాశం గొణుగుతోంది
ఉరిమే మేఘాల గర్జనల నేపథ్యంలో
దుమ్ముపట్టిన చెట్ల ఆకులను కడుగుతోంది వాన
ప్రియుని స్పర్శతో పులకించే ప్రేయసిలా
పరవశిస్తున్నాయి మొక్కలు
నీటిచుక్క కోసం ఎదురుచూసిన గుడిసెలకు
పెనువర్షం విషాదమే మిగిల్చింది
గుడిసెలు కూలిపోయాయి
ఆధారం జారిపోయింది
ఆకాశం రోదిస్తోంది వర్షపు ధారలతో

***



## 12. ఎమర్జెన్సీ

సమాంతర దారుల్లో
భిన్న ధృవాల సహచర్యం
అవిరళ రైలు ప్రయాణం
నిరంతర సుదీర్ఘయానం
పలాయన బోగీలకు
అనివార్య సంఘటనలే ప్రయాణికులు
బొగ్గు యింజను మసి పూసి మారేడు కాయంటే
కరెంటు యింజనొచ్చి యిచ్చిన షాకులకు
గుండెల కండరాల రక్తం గడ్డ కడుతుంది
నేను "మేము" గా మారి "మనం" కావాల్సింది
"నా" స్టేషనులో పాసెంజర్లు "మన" గా మసలక
మరలి రాకముందే "వారు" గా వేరైపోతే
కుటుంబ బోగీకి సాధ్యం కాని సఖ్యత
సమాజ స్టేషన్లో ప్లాట్‌ఫాం ఖాళీలేక
ఎర్రజెండాలు స్వాగతిస్తుంటే
ఏ ఎజెండా లేని దళ ప్రభావమో
ప్రతి బోగీని పట్టి కుదిపేస్తుంటే
తెల్లని కాయితం పై అక్షరం పొద్దు పొడవదు
యిది చీకటి ఖండం
దీపం తనను తానే వెలిగించుకుని
నిట్టూర్పులతో చలి కాచుకుని
ప్రాణపు వేడి పుట్టించుకొని
ఊపిరి నిలుపుకొని
గడ్డకట్టిన రక్తాన్ని కరిగించలేనపుడు
దాన్ని తొలగించడమే అత్యవసర శస్త్రచికిత్స-

***

## 13. బంధాలకు వేలాడుతున్న శవాలు

వేర్ల వీధుల గురించి పూలు పాటలు చెప్తున్నాయి
స్వార్థ కాంక్షల ఔదార్యం సార్థకతను చాటుతున్నాయి
కన్నందుకు ప్రతివాడు కన్నవాళ్ళని ప్రేమించక్కర్లేదట
కని పెంచటము సర్వం సమకూర్చటము నేరమట
అప్పుడప్పుడు వార్తలట...

జన్మనిచ్చిన పాపానికి శరీరాన్ని, ధనాన్ని
పంచుకునే హక్కు రాజ్యాంగమిచ్చిందట
దారి చూపటానికి దీపం వెలిగించినట్లే
కొవ్వొత్తిలా కరగడం నీ కర్తవ్యం అంటున్నారు
కుమ్మరి పురుగులా నిన్ను నీవు తొలుచుకొని
ఆశల దీపాల కాంతుల అవసరాలను
ప్రపంచరంగుల ప్రభంజనాలను చూపమంటున్నారు
కర్తవ్యపు భ్రాంతికి నీవు బలిపశువట
బంధాల కాంతి చుట్టూ తిరిగే వెర్రిశలభానివట
చెయ్యగలవు కాబట్టి చేశావు
అప్పులైనా, ఒప్పులైనా, గొప్పలైనా
చెయ్యగలం కాబట్టి మేంచేస్తాం
స్వార్థపు సమర్థనలయినా, కుత్సితపు విమర్శలయినా

ఇది కుటుంబం. ఇక్కడ సర్వసాధారణం ప్రేమ దొరకకపోవటం
రాయున్నవారు ధాలయ్యారు
నేర్చుకొని పనిచేసిన వారు బానిసలయ్యారు
కన్నపేగు, కట్టుకున్న బంధమని ఉపేక్షిస్తే
రెల్లు పూల రేగు ముళ్ళగాయాలు
మాటల తూటాలు - కంటికి కనిపించని ఉరులూ
సర్వం ఉరిని వ్యతిరేకించిన ప్రపంచానికి
కనిపించని బంధాలకు వ్రేలాడిన శవాలు స్త్రీలు-

***



## 14. మౌనం

మౌనం కూడా ఒక మహాకావ్యమే చదివితే
మౌనం ఒక మౌఢ్యం, అది పలాయనం
మౌనం కూడా జాడ్యం. అది స్వార్థం
మాట్లాడలేని మౌనం అహంకారం
మాట్లాడరాని మౌనం అజ్ఞానం
మాట్లాడనివ్వని కూడని మౌనం అణచివేత
తల్లితో మాటాడలేని మౌనం అలుక
చెల్లితో మాటాడలేని మౌనం కినుక
చెలితో చెప్పలేని మౌనం కోరిక
మనిషికి మాత్రమే సాధ్యమయిన మాట
అవసరమయిన చోట మాట్లాడడానికి ఏంటట
మాటల్లో ఎన్నో సాధ్యమయినప్పుడు
మాటల్లో ఎందుకు సాదృశ్య
మాటలో ఊరట పండగ
మాటలో మరులు పుట్టగ
మాటలో కాంతి విరియగా
మాటలో సిరులు కురియగా
మాటలు మాటలు కత్తి కోటలు కడతారు
హాయిగా మనసు తెరిచి మదిపొరల్లో
స్మృతుల్లో శాశ్వతంగా మాటలా నిలవద్దురా
తలచి తలచి మురవడానికి
తరచి తరచి తలపోయడానికి
మంత్రంలా, యంత్రంలా
సంజీవనిలా .... సహజీవనిలా

సహచరిలా.... శాసనంలా
మహాప్రవాహంలా మాట్లాడాలి కదా
ఏ ఆట రాకపోయినా ఫరవాలేదు
మాటాడ్డం రావాలి
నేర్చుకోనయినా మాట్లాడాలి
మలయమారుతంలా, పరమ ఔషధంలా
ప్రణవంలా, ప్రళయంలా మాట్లాడు
మౌనాన్ని ఛేదిస్తూ మాట్లాడు
తరువాత మాట్లాడాలనుకున్నా
అప్పుడు దాని అవసరముండదేమో

***



## 15. ఆమె – ఆకాశం

ఆకాశానిదీ ఆడమనసే – ఎంతో విశాలం
రోజూ నిష్క్రమించే సూర్యునికి
పడమటన టమాటా రంగుతో టాటా చెపుతుంది
ఎంతో ఉదారంగా రాత్రికిరాని తానునిత్తై నక్షత్రాల నగలతో నిరీక్షిస్తూ
మేఘాల మేనాలను సిద్ధం చెయ్యమంటుంది
తూరుపు దిక్కున వెలుగురేఖై
ఎదురుచూపును మేలి ముసుగుగా కప్పుకుంటుంది
ఉషోదయానికి ఎర్రతివాచీ పరిచి స్వాగతిస్తుంది
చలి రాత్రిళ్ళు వణికిస్తుంటే
తాపం వెచ్చదనంతో మురిసిపోతుంది
వెన్నెల వేళలో చంద్రుడు తోడొస్తానంటే
అర్కుని ప్రతిబింబపు వెలుగుకు ఉనికే లేదని
వెన్నెల జలకాలాడుతుంది –
మంచుకురిసే రాత్రి, వర్షం తడిపే రాత్రి
ఉక్కగుక్కపట్టేరాత్రి ఎన్నో వెళ్ళిపోతుంది?
పగటి వేళ వెచ్చదనంలో విరహవేదన మరిచి పరవశిస్తుంది
భానుని కాంతిలో భాసిస్తూ రాత్రిని మరిచి
అస్తమయంలో ఆగమని అర్థిస్తుంది సూర్యుణ్ణి
మళ్ళీ వస్తానని మఖ్య పెట్టే భాస్కరుడు
అమాయకంగా ఆశగా ఆకాశం ఆడమనసుతో
తామర తరుణులు తోడంటూ ఉంటూ
జాజిపందిరి శయ్యాలంకారమంటూ
మాలతీలతల సుగంధాలు అతని రాకకు సాక్ష్యమంటుంది
దిక్కులు పిక్కటిల్లేలా చెప్తుంటాయి
రాత్రికి రవి రాడు రాడంటూ
అయినా వెర్రి ఆకాశం నమ్మదు. ఆడమనసు కదా !
నమ్మకం తన బలహీనత, బలం కూడా !

***

## 16. ఉలిక్కిపడ్డ ఉరి

క్షుద్ర ఏరూపంలో వున్నా కళ్ళు కంపే
సామ్రాజ్యవాదం తెల్ల తోడేళ్ళరూపంలో
అమాయకపు, నిజాయితీ, బడుగు గొర్రెపిల్లల
వేటలో మునిగి దానార్తయ్యింది
లొంగిపోయిన వాటికి ఉరిత్రాడు
మరణ ప్రతీకలా !
ఉరి ప్రకటించినపుడు మౌనగీతిపాడి
తాడు లాగబడ్డ తర్వాత ఉలికిపాటేమిటి
మనిషికి కావలసిన కనీస స్పందన మానికంలోనా ఎందుకు
జాతికోసం పోరి ఉరికెక్కిన పులి మర్మాను
తెల్ల తోలుకు అలికించుకొనే భీరుత్వం
ప్రపంచమంతా వ్యాపించిన "గో.పి." తత్వం
అనుకోకుండా జరిగిన ప్రమాదం కాదు యిది
డెడ్‌లైన్ చూపినా కళ్ళు మూసుకున్న గాంధారితనం
వెన్నుపోటు కూడా ఒక రకం వేటేకదా.
పాశవికతకు పర్యాయంతదా
సద్దాం ఉరి మనకళ్ళు తెరిపిస్తే
దేశభక్తి వుగ్రవాదం కాదు
బడుగు దేశపు గడ్డి పోచలతో
తెల్ల తోడేళ్ళ వేట అసాధ్యంకాదు-



## 17. కొత్తకాని మరణం

ఎన్నో మరణాలను దాటుకు వచ్చిననాకు
ఇది ఎన్నో మరణమో తెలియదు
మరణం నాకు కొత్త కాదు
కాని ఇది మాత్రం మరో కొత్త మరణం

కొంచెం కొంచెం ఎండబారిన తరుణం
సున్నితత్వం పారిపోతున్న తరుణం
మంచువెన్నెల నవ్వులతో మందుపూసి
దూదితత్వాన్ని మనసులో పాదుకొలిపి
వసంతం పూయించి మళ్ళీ బ్రతికింది...

మరణంలోకి నెట్టటం నీకు ఆటేమో
ఇది నాకు పురాతన మనశ్శాస్త్రం
మొగ్గ మనసులో కోరిక పండుబారిన తీరు
మంత్రజాలంతో శపించబడ్డట్టు
మొదటికి వచ్చి ఆగింది శవాగారం

తరతరాల ఘనీభవించిన పురపార్శ్వక్యాన్ని నమ్మి
మనసుకు తొల్లితనాన్ని ఆపాదించుకున్నా
నేను నవ్వుతున్నాను. మనసు రోదిస్తుంది
నేను నవ్విన కొద్దీ కళ్ళుపొడిబారుతున్నాయి
మరణం నాకు కొత్త కాదు...

వసంతం పూయించిన వంతెన
కూలిపోయింది పేకమేడలా

ఎదురుగానే ఉంటున్నా ఎడారి దూరం పెరిగింది
నువ్వు నవ్వుతూనే ఉన్నావు ఎప్పటిలాగే
తిరస్కృతితో మౌనంగా దహిస్తున్నావు

నువ్వు నన్ను కూడా తీసుకోలేవు అన్నమాట
వజ్రాయుధపు వేటయింది
కీర్తి కండూతిలో నాకెందుకీ దహనం
అందాల అబద్ధాలు, ఆ నవ్వులు అసత్యాలు
మరణం నాకు కొత్తకాదు...

నీద్వారానే మరణిస్తున్నా కొత్తమరణం నాకిది
చితిలో జాడలు విభూతులవుతున్నాయి
నీ నవ్వుల మల్లెలు మంటలౌతున్నాయి
ప్రతిసారి నేనే కాలుతున్నాను స్వయంకృతం
పెనం నుండి పొయ్యిలో పడ్డ కాలుతున్న రాత్రి స్వగతం

అయినా ఆశ రెపరెపలాడె మనసు నాది
చకోరమో - చక్రవాకమో ఏదో ఒకటి
గుండెల్ని చీల్చింది మెదడును ద్రవీకరించే
గారడివాడి చేతిలో కోతినయ్యాను
పైకి గెంతు, కిందికి గెంతు, గడెక్కు, సైకిలుతొక్కు
నీ నవ్వు కారుచీకటి కాటుకల అందం - కన్నెపిల్లల కౌగిలితంతం
నాకు మరణం కొత్తకాదు
కాని ఈ మరణం నాకు ఇప్పుడు మళ్ళీ కొత్త-

***



## 18. ఉత్తమ ప్రేక్షకులం

ఏ సంఘటన చూసినా ఏమున్నది గర్వకారణం
నరజాతి సమస్తం స్వపీడిత పరాయణం
బోధకులు బాధకులుగా మారి పాఠశాల గదుల్లో
అర్ధరాత్రుల్లో పసిమొగ్గల జీవితాలను మసి చేస్తే
నైతిక విలువలు ఎండిన చెట్లకు, స్వయంగా ఉరి వేసుకుంటాయి
జన్మనిచ్చిన వారు వృద్ధాప్యంలో భారంగా తోచినపుడు
మానవతా విలువలు నిస్సహాయ సముద్రాల్లో మునుగుతాయి
విద్యనభ్యసించాల్సిన భవిత రక్తాన్ని పెట్టుబడి పెడుతున్నపుడు
చదువుకోసం రక్తపు సాంపిళ్ళుగా మారుతున్న యువతను చూసి
ప్రభుత్వ అసమర్థత
అధికారుల అవినీతితో కలిసి వికటాట్టహాసం చేస్తుంది
మనిషి సాధించిన సాంకేతిక ప్రకృతి సైబర్ అశ్లీలంలా
పసిమనసులను కలుషితం చేస్తున్నపుడు
ఐశ్వర్యాలెవరన్నది వందల మిలియన్ డాలర్ల ప్రశ్న
వినయంతో ప్రమేయం లేకుండా
రెచ్చగొట్టే టి.వి. ప్రసారాలు
సగటు మనిషికి అగ్నిపరీక్షలయి
సవాళ్ళు విసురుతాయి
బాణాల తోరణాలతో రణాల సలుపులు
బ్రతకడానికి పోరాటం కాకుండా
బ్రతికున్నందుకు పోరాడాలి

మనది కాని సమస్యలతో
మన ప్రమేయంలేని ప్రమాదాలతో
మనిషయిన వారెవరయినా, మనసున్నోరుకు
ఆలోచనలకు ముసుగులు వేసి
అంతా బాగుందని చేసుకుని
అంతా మనమంచికే అని పెంచుకొని
నష్టపడటానికి, దోచబడటానికి సిద్ధపడాలి
బలం వున్నవాడిది రాజ్యమయి
ఆటవిక న్యాయం ఏలుతున్నపుడు
మనసు చంపుకుని బ్రతుకుతున్నపుడు
మనమంతా చిత్రప్రేక్షకులం

***

వెంకటేష్.రావు
తేది : 16-06-2007



## 19. గాంధీగారి కోతులు

కంచె చేను మేయడంలేదా
కనురెప్ప కాటెయ్యటంలేదా
ఆకలి బూచిగ కావడంలేదా
పసితనం పసివాడటంలేదా
కన్న కూతుళ్ళపై అత్యాచారాలు
కన్న తండ్రే కీచకుడయితే
అక్రమ విక్రమార్కుల రాజ్యం
కామాంధుల కాలం
[illegible] భార్య అయినా, చెల్లె అయినా, బిడ్డయినా
చివరికి కన్న తల్లయినా
దాష్టీకానికి బలి కావాల్సిందే
ఆకాశంలో సగం సాధన, కొంత కల్పన
కొంత విజ్ఞానరంగంలో, విపణి వీధుల విలయంలో
ఉన్నత విద్యల్లో స్త్రీ ఏమిటి?
ఆడది ఆడదే – మరో ఆడదాన్ని అంగడి బొమ్మను చేస్తుంటే
మదాంధులకు సహకరిస్తుంటే
అమాయకపు పల్లె పడుచులు పడుపు వృత్తుల్లోకి
రేకులు మారుతున్న కారెన్సీ పెద్దవారి ఖజానాకు
ప్రభుత్వం, న్యాయవ్యవస్థ, చట్టాలు యివే
గాంధీగారి మూడు కోతులకు ప్రతీకలు –

***

## 20. అక్షరంలానే జీవిస్తా

నేను బ్రతుకుతున్నాను – జీవించాలన్నది నా కోరిక
బ్రతకడంకోసం పోరాడుతూ .. ఓడుతూ.. గెలుస్తూ
జీవించాలనే కోరిక నా బాల్యానిదే అయినా నే బ్రతుకుతున్నా
జీవితంలో కొంతయినా జీవించాలనే ఆశను బ్రతికిస్తూ
జీవించడానికి కారణాలను అన్వేషిస్తూ దశాబ్దాలు బ్రతికా
నింగిలా.. నేలలా.. నీరులా.. నిప్పులా.. బాధ సామాన్యమై
స్వీకారం, తిరస్కారంతో పనిలేకుండా బాధతో నేను తాదాత్మ్యమై
బాధ నాకు భరించరానిదయినపుడు అక్షరం నన్ను ఊరడించింది
నాపైనే నా కోపం ... నా అసమర్థతపైనే నా కోపం
ఆసరా అయిన అక్షరంపై కోపంగా మారి అక్షరం స్తంభించింది
ఊహల ఊపిరిపోయి.. యాంత్రికస్తున్నా.. నిర్జీవంగా
కలం ఆగిపోయి, అక్షరం మరిచిపోయి
జీవితం మొహంమొత్తి, ముఖం చాటేసే సమయం
అడవి అంటుకుపోతున్న ఆసల గాఢత మనసునావహించి
అవని భారమై.. జలధి గాఢమై.. మనసు మూగదయినతరుణం
వెలవంకల చిరునవ్వులతో... అనూహ్యంగా
నా ఊహలను ప్రేరేపించిన భావన పరిచయం
ఉభయ సంధ్యల ఉద్విగ్నత నాలో అంకురించింది
నా అక్షరాన్ని కదిపి, చేతి కలంతో పలకరించింది నాహృదయం
నన్నుద్ధరించడానికే ప్రత్యక్షమయిన నా ఊహ
కంటిముందు సజీవంగా సాక్షాత్కరించింది



నే శిశువునై జీవించాలనే నా కోరిక పులకరించింది
ఊహాల్లో కూడా జీవించవచ్చు అనే కొత్త పదం స్ఫురించింది
క్షణం ఓ అక్షరం మధ్య మధ్య అదృశ్యమవుతుంది
మృగతృష్ణలా నన్ను తన వెంట పరుగెత్తిస్తుంది
అతిదగ్గరగా వుంటూ ఎడారి నీడవి దూరం పెరిగింది
అక్షరం ఆగిపోతుందనే భయం
ఊపిరి ఆగిపోతుందనే భయం
వెన్నెల శూన్యాన్ని వెలిగించినట్లు అక్షరంలానే జీవిస్తా
కలం అక్షరమై జీవిస్తా-

***

## 21. వనమాలికను

నేనో స్వేచ్ఛా విహంగాన్ని - ఆనంద కెరటాన్ని
నేనో అక్షర దీపికను - మృదుమధుర గీతికను
నేనో సుగంధ పరిమళాన్ని - మానవతానుబంధాన్ని
నేనో ఉత్సాహోత్తుంగాన్ని - పవిత్ర ప్రవాహాన్ని
నవ్వు నా వ్యసనం...
నా నవ్వును చూసి పరవశించే వారు కొందరు
పళ్ళు నూరే వారెందరో
నా గమనం అనివార్యం
గ్రామసింహాల వరుస గజగమనం నాది
నన్ను చూసి గొళ్ళెం కొందరు పెడితే
తాళం కొందరు వేస్తారు.
స్నేహ పరిష్వంగం నా ఆశ
అంగాంగ విచ్ఛేదం
వెక్కి వెక్కి ఏడుస్తుంది మనసు
ఎందుకీ బంగారు అంతశోకం అంటుంది ప్రకృతి
సహించలేకపోతున్నా నంటుంది మది
నటనెందుకు జీవించక- ప్రశ్న మేధది
కేవలం బతకడం కాదు జీవించటం నా ఆశ
ఇప్పుడు బ్రతుకీడుస్తున్న నేనో ప్రహేళికను
పెదవి రంగులతో, ముఖాన నవ్వులతో
నేనో అందమైన చిత్రం
ఐతే అద్దంలో ప్రతిబింబం మాత్రం ఛిద్రం
కావలసింది కనిపించదక్కడ
నేనో శాంతిపావురం
నాలో శ్వేతవర్ణం స్వరమై కరిగింది
నేనో హరితవనం - హర్షాతిశయంక్త పలవరింపు



ఇప్పుడంతా అనావృష్టి
నేను పసిమి వెన్నెల వెలుగు
కరిగిపోతున్నా కర్పూరంలా
నే మిగిలిపోతున్నా రుధిర వర్షంలా
కేవలం రౌద్రంలా
నేనో స్వేచ్ఛావిహంగం, నారెక్కలకు కత్తిరింపులు
నేనో అక్షర దీపికను, విషాదం నాఛాయ
నేనో సుగంధ పరిమళం - కలుషితమవుతున్న ప్రతిచోట
నేను నేటి మహిళను మీ అందరికీ ప్రతీకను
మీ పెదవుల చివర చిరునవ్వై మొలవాలి
మీ కన్నులలో ఆనంద బాష్పమై నిలవాలి
మీ వాకిట ముగ్గును, మీ తోటలో పసిమొగ్గను
మీ మదిలో జ్వలిత జ్ఞాపికను -
నేను కాను మాంసపు ముద్దను
అస్వస్థ సమాజానికి వనమాలికను
నేనో విజ్ఞాన దీపికను - జ్ఞానకాంతులు నా నైజం
పూచే పూవులు, వీచేగాలులు, కూసే కోయిల
పిలిచే తుమ్మెద అన్నీ నా కోసమే
నేనే ప్రకృతిని నాలోనే మీరంతా
మరి పూలు వాలిపడుతున్నాయి
తుమ్మెదలు ఆగిపోతున్నాయి
కంఠాలు మూగబోతున్నాయి
పిలుపులు నిలిచి పోతున్నాయి
అంతా స్తబ్దత - అంతా నిశ్శబ్దం
నే తలిస్తే శక్తిలా - శత్రువులకు శాపిస్తే జ్వాలలా
క్షమిస్తే శారదలా - లాలిస్తే శరత్తులా
నేను నేటి మహిళను - మీ అందరికీ ప్రతీకను
అస్వస్థ సమాజానికి - వనమాలికను.

***

## 22. మృత్యునాదం

ఓ అదృశ్యరక్కసి తన యముడిగోళ్ళతో
కర్కశంగా రక్కుతుంటే
మెలిపడే పేగులు పెట్టే పొలికేక – ఒకటి
ఓ కఠిన పాషాణం తన రంపపు పళ్ళతో
గొంతును కొరుకుతుంటే
తడారిన నాలుక పెట్టే ధావుకేక.. దప్పిక
ఎండా వానా తేడులేంగళ్ళ
పంతుల వారీగా పంతంతో హింసపెడుతుంటే
ఈ దేహం చేసే మృత్యునాదం... గూడు
సృష్టిలో ప్రతి పక్షికి గూడుంది
గూడు కట్టే చోటుంది, హక్కుంది
ఇనుపగజ్జెల తల్లి ముద్దు బిడ్డలు
పేదరికపు మురికివాడల పక్షులు. వారికి లేదు గూడు
ఓటుకోసం మీరు వేషమేసినప్పుడు
వరాల జల్లుల్లో మా అవసరాలు
తడిసి ముద్దయినప్పుడు
అరచేతి వైకుంఠంలో
మీ ఉదారత్వం అద్భుతనృత్యం చేసింది
రంగురంగుల జెండాలు ఊసరవెల్లుల్లా..
ఒక 'జెండా' వెయ్యమని వెనక నిలిచింది
మరో 'జెండా' పీకమని లాఠీ రుచిపింది
'ఈనాడు' ఇక్కడ – మరునాడు అక్కడ
ఎక్కడెక్కడ వెయ్యడం, పీకడం, లాగడం
ప్రాణం నిలుపుకోడానికి – పొట్టకట్టడానికి ముందు



కావలసిన గూడు...
రంకు రాజకీయపురంగు
మురికివాడలకు పింఛను కావాలంటే
రేషనుకార్డు సాక్ష్యం..
రేషనుకార్డుకు కుటుంబ బంధం సాక్ష్యం
అ.. హంగులు కావాలంటే
అంటుమనే రక్తం పీల్చడానికి
ప్రాణాలతో పీక్కుతినే ఇనుప రాబందులు
పావురాలు కాదు.
పాలకుల స్వాములు తిన్న రాబందులా అన్నీ.
ఒక్క పిడిగాలిదెబ్బ,
రాజకీయపు రంగు వెలిసే దెబ్బ
ఒక్కటే..?
గూడు లేక రోడ్లలో తడి ఎండిన వారి చేతిలో
వజ్రాయుధం ... ఓటు.

***

## 23. ఉరుకమ్మ - ఉరుకు

రంగుపూల సిల్కు పరికిణీ కట్టుకుని నే ఉరుకుతున్న
పొలంగట్లమ్మటి చెరువుకట్ట కిమ్మటి ఉరుకుతున్న
మామిడి తోటలమ్మటి చింతతోపు తెమ్మటి ఉరుకుతున్న
పచ్చటి పొలాల అందాల కమ్మటి గాలుల తల్లడవాలు
కోయిల పాటలు గమ్మత్తుల మత్తులో మురుస్తుంటు
నే ఉరుకుతున్నా -
నా వెంట చింపిరి జుట్టులు, చినిగిన లాగులు ఉరుకుతున్నయ్
చెరువుల బాయిలతో పోటీపడి ఈదుతున్న
మగ పోరగాళ్లతో పందెమాడి గెల్లిస్తున్న
పొలంతటా ఆనందమంత నాదే అని మురుస్తుంటు ఉరుకుతున్న
నే ఉరుకుతుంటే మా అమ్మ కళ్లలో గుబులు
అది చూసి నేను సంబరంతో ఉరుకుతున్న
నా ఉరుకులకు అడ్డంవచ్చిందో పురుగు
అది చూసి నే ఒక గడియ ఆగిన, అయినా ఉరుకుతున్నా
అమ్మ గుబులు పెరిగింది - నాకు గుడి ఒంటరయ్యింది
నా ఉరుకులాగినయి - నా పలుకులాగినయి
అనా మళ్ల ఉరుకుతున్న...
చెప్పులు వేసుకున్నాగాని - ఉరవు వేసుకున్నాగాని
ఎంగిలి కప్పులు కడిగినా - మసి గిన్నెలు తోమినా
పైలం చిన్నదానివిలేండి ఉరుకుతున్న
పిల్లల చేత పట్టుకుని - పుస్తకాలు పట్టుకుని ఉరుకుతున్నా
చిట్టి చిట్టి రాతలమ్మటి - బొమ్మల బాయిలామ్మటి ఉరికిన
ఇంకా ఉరుకుతునే ఉన్న...
ఉద్యోగం కోసం ఉరుకు, ఊరుకోసం ఉరుకు, ఊరటకోసం ఉరుకు
నేనొక్కదాన్నే ఉరుకుతుంటే నాలాంటోళ్లను చూసుకుంటిని
మారుతుంటు ఉరుకుతున్న
కొంతమంది అడవులమ్మటి ఉరుకుతున్నరు - కాళ్ళ కిందామలు లేదు



కొందరు అడవులమ్మటి ఉరుకుతున్నరు - కంటిమీదకు రేదు
కొందరు ఏ పల్లెని అడుపువంటలో మలంగా ఉన్నరు పిల్లలుకున్న
అట్లు కూడ ఉరుకుతునే ఉన్నరు - కంటికగుపడని కరగండ్లంటు
పాసం చేతపట్టుకొని కొందరు - మాసం చేత పట్టుకొని కొందరు
పిడవాంచెనక గులంగ ఉన్నమంటనే - ఉరుకుతున్నరు కొందరు
ఉరుకులెనకమంది ఉరుకుతున్నరు
కళ్ళు లేపోళ్ళు ఉరుకుతున్నరు - కాళ్ళు లేపోళ్ళు ఉరుకుతున్నరు
ఉరుకలేపోళ్లను కూడ ఉరికిస్తుంది పసెంపకం
యూపోరమంటు,, యువ్వారమంటు ఉరికిస్తన్నరు
కసనపు దులాయి దేశాలకు ఉరికిస్తన్నరు
అందంతపు పెళ్ళిళ్లకు - పెళ్ళిపేరుతో చావులకు
ప్రేమ ప్రేమంటూ ఉరికిస్తన్నరు - పెత్తనమని ఉరికిస్తన్నరు
పెడకాడికి - వాడికాడికి - అనంతంగా చదువులకు చావులకు
రేపులకు పరువులకు ఉరుకుతున్నరు
అడపోళ్ల పక్షంబని ఉరికిస్తన్నరు
బ్రతికాడనే ఉరుకుతునే ఉన్న
పడుకుంట లేచుకుంట ఉరుకుతునే ఉన్న
పెద్దుకుంట మొత్తుకుంట ఉరుకుతున్న
అల్లిమాటలంట - ఉద్యోగాలంట యుద్ధం ఉన్నా చేస్తున్న
నే ఉరుకుతన్ననా? నన్ను ఉరికిస్తన్నరా?
తిట్టుకుంట ఉరుకుతున్నా
పెద్దోళ్లను చూసుకొంట
చిన్నోళ్లను చూసుకుంట ఉరుకుతున్నా
పెద్దనీకి, చిన్ననీకి ఉరుకులేదు
కులమంటు, మతమంటు ఉపోద్ఘాతమంటు ఉరుకుతున్న
ఆకలికడుపుంది ఉరుకులేదు
బతుకంత కొరకు ! నే ఉరుకుతున్నా
మీ బిడ్డలు మాత్రం ఉరికిస్తుకుండ ఉరికిస్తుండ్రు.

***

## 24. నేస్తమా

శిథిలమవుతున్న నా కలలను పొదివిపట్టుకుని
పదిల పరచిన నేస్తమా
నైరాశ్యంలోని నా ఊహలకు
ఉత్సాహపు ఊపిరులూదిన మిత్రమా
నాతో స్నేహం...
అఖాతాల అంచున ప్రయాణమని తెలిసి
సాహసించిన సహవాసమా
నన్ను ఒదలని తోడున్నా
సామరస్యతతో సలీలా సహకరించిన సఖ్యమా
యాంత్రిక ప్రపంచంలో మాంత్రికునిలా
నాకోసం సమయాన్ని మంత్రించిన స్నేహమంత్రమా
మైత్రీవనంలో పుష్పమా
నీవందించే సుగంధం
నాచుట్టూ పరిమళిస్తూ
నాహృదయపు గాయాలకు
మలాము రాస్తూ ఔషధమవుతుంది
గతిస్తున్న కాలానికి ఒక గతిని నిర్దేశిస్తుంది
నాయాతన నరకమయినా నీ ఉనికి... నీ ఊహ
లక్ష్యంకోసం పోరాటం జరిగినా, నన్ను
మోకాళ్ళపై నడిపిస్తుంది-

***

'ఉదయసాహితీ' కరీంనగర్ వారి
'వెలుగు' కవితా సంపుటిలో ప్రచురితం

## 25. స్మృతి సంపద

నేను నిన్నటి గతాన్ని - స్మృతి సంపద నాది
నీవు నాటి నిజానివి - అనుభవాల అన్వేషణ నీది
ప్రతి నేడు రేపటికి గతమే అవుతుంది
స్మృతుల సమాహారంలో మన కలయిక తప్పనిది

నే చూస్తున్నా ఆనందంతో నా అనుభూతికై
భవిష్య రెక్కలు చూస్తున్నావు - రెక్కల్ని వెతుకుతున్నావ్
అనుభూతులు నీకు సరిపోవు - అనుభవం కావాలి
నేను నిన్నటి గతాన్ని స్మృతి సంపద గొప్పది నాకు

నేను నడిచి, కరిగి పోతుంటాను
నువ్వు తీరానివి కదలలేని తనం నీది
స్పీడ్ బ్రేకర్ దగ్గర ఆగని నైజం నాది
నా దూకుడు చూసి నీకు భయం

నిన్నటి వంటి పొగడ్త స్ఫూర్తి నాకు
పొగడ్తల పన్నీటితో దాహం తీరదు నీకు
నా శోధక మనసుకు దాహం
అహంకారపు ముసుగు కప్పుకు నీ మనసుకు

మరుపురాని బాధ కూడా మధురమే నాకు
స్మృతులు నాకు జీవనాధారాలు
హిమధూమం లానే కరిగిపోతుంటాను

చలి స్పర్శ నీకు మిగిలేది

మృత్యుకాంక్ష నా నిరీక్షణ
స్మృతి పంచక వాడి నిస్మృతి గతాన్ని నేను
ఏవి నా నవ్వే పెదవులు .. ఏది నాస్మృతి మధురహాసం
నే నవ్వుతున్నాను... నా స్మృతులు కరుగుతున్నాయి

***

[illegible] - 2007



## 26. గాజుల హేళన

నేను పట్టిందల్లా బంగారం – శ్రీహరికి పట్టపురాణిని
నే ముట్టిందల్లా తళతళ మొలకల మెరుపు
అందంలో ఆనందమే నా పయనం
నా మనసొక నందనవనం
నేనో నూతన ఋతువును
తనంతమా పూవకు నాపై కినుక
పుట్టినవ్వులు మొగ్గల పరిమళాలు నాసొంతం
బంతులు – పూబంతులు – చేమంతులు
నేను కాను ఎవరికీ సామంతను
అణుమంత చింత రానీకండి
కాంతులు – హేమంతుల – ఆయంతులు
మీ కోసం కాదు నా అలంకారం. భ్రమపడకండి
నేనో అందమైన కెమ్మెరను
ఆనందమే నా ఉచ్ఛ్వాసు
ఎవరికెందుకు ద్వేషం
నేనో నల్లరాతి గనిని
మీ తర పరంపరలు నన్ను తాకవు
నా గాజుల గలగలపై హేళనెందుకు
ఈ నా ఆకృతికి అహంకారం అలంకారం
దురహంకారపు మంటలెందుకు మీకు
అభిమానం నా ధనం – ధైర్యం మీ తరంకాదు
నా దుఃఖం మీ విజయమనుకుంటే – పగటికలే మిగిలేది
నరకంలో కూడా స్వర్గము పొందగల ధీరత్వం నాది

***

## 27. చదవాలనివుంది

నైపుణ్యాను పెంచిన
మనిషి పెన్ను ఎన్నో పొరల్లో జారిపోయింది
వారి ఏకైక సందేహసమూహం
అర్థంలా ముక్కలయిన మనసును
అతుకుపెట్టే విద్య ఏది?
పగిలిన అద్దం అతుకులు తెలియకుండా
ఏ "డిజైన్" సృష్టించాలో వెతకడం ఎలా?
మనసు మీది ముడతలకు
'ఏమోడాన్' 'క్రీమ్' ఏదైనా పనిచేస్తుందా?
గుండెకైన గాయాలకు
కారణాల ప్లాస్టిక్ సర్జరీ తెలిసిందా?
నడలిన మచ్చ చెరపడం తెలిక
మనసుపై ఏర్పడ్డ మరకలు, మచ్చలు తుడిచే
లిక్విడ్ మార్కెట్లో వుందా
వ్యక్తిత్వానికి కాంతిని పెంచే
గల్లీకో అనూస్ - వీధికో ఏంజెల్స్
మనసు మృదుత్వాన్ని పెంచే
అలోవేరా ఏ అడవిలో దొరుకుతుంది
ఏ సందులో ఆ మూలికను వెతకాలి
ఆ జ్ఞానం ఏ పేటలో? తరువెందుకు ఆ చేటలో?
మానవ సంబంధం - విలువల అనుబంధం
ఏ వెబ్‌సైట్‌లో పెట్టారు
ఏ ఛానెల్లో చూపుతారు
నాకు చూడాలని వుంది
ప్రపంచ పాఠశాలల్లో పాఠాలుగా పెట్టవలసిన
మానవత్వం, మనసు తత్వం
ఏ తరగతిలో చెప్తారు
ఏ విశ్వవిద్యాలయంలో మొదలెట్టారు
నాకెవరైనా చెప్తారా .. చదవాలని వుంది

***



## 28. ఊహామృతం

కలలలోకంలో ఎక్కడో ఎప్పుడో ఎదురయిన ఒక ఊహ
కళ్ళ వాకిళ్ళలో కదలాడుతూ నిత్యం కలవరపెట్టే
ఉందో లేదో తెలియని మనసు అవునో కాదోనని ఊహలు
కవిత్వం దాటిన కాసారాలుగా మారి ప్రసవవేదన పడ్తున్నాయి
కదులుతున్న ప్రవాహంలో కలువ పూల సౌఖ్యం కాదు
కష్టాల కడగండ్లలో కలల సౌఖ్యం కావు
మనసు పొరల్లో ఎక్కడో ఊహ ఊపిరి పలవరిస్తున్నా
ఆకాశాల అంచుల ప్రయాణంలో కూడా ఆ ఆలాపన
నాకు తెలియకుండానే తనకోసం కలవరిస్తున్నా
ఊహల పరిమళాలను ఆఘ్రాణిస్తున్నా
అవ్యక్తమయిన తనతో భౌతికంగా సంగమిస్తున్నా
తెరలలో విచరిస్తున్నా, కవితల్లో కాలుజారుతున్నా
భ్రమలతో రమిస్తున్నా, ధ్యానిస్తున్నా నిత్యం మరణిస్తున్నా
మరుక్షణం ఊహలతో జీవిస్తున్నా
మరిచిపోని తలపులో ఊహాలోకాలని అనుభవిస్తున్నా
మందహాసాల్లో తనకోసం నేనొక అభిసారికను
పరిమళాల్లో నే వచ్చిన సైకత శిలను
పూలపుప్పొడుల సుగంధాల నా మనసుకు ఔషధాలు
ఊహాలే నా పాలిటి అమృతం - అందుకే
మరణించిన ప్రతిసారీ నే మరుక్షణమే జీవిస్తున్నా

***

## 29. ప్రశ్నల ప్రహసనం

ప్రశ్నలడిగి సమాధానం చెప్తే "కౌన్ బనేగా కరోడ్‌పతి"
లక్ష్మీకటాక్షం.
అడిగిన ఊసులందిస్తే "నీ ఇల్లు బంగారం కాను"
కాసులవర్షం
పార్లమెంటులో ప్రశ్నలడిగినా లక్షల ఆదాయం
ప్రేమ ప్రశ్నకు సమాధానమివ్వని ప్రేయసి హతం
ప్రేమను తిరస్కరించి పోలీసులను ప్రశ్నించిన గంగాభవాని హత్య
ప్రశ్నకు ఎంత ప్రాధాన్యతో -
ప్రశ్నకూడా ప్రేయసిలా ప్రియమయినది
ప్రళయంలా భయంకరమయినది
ప్రాణాలను బలితీసుకుంటుంది
ప్రశ్నలడగడానికి లక్షలడిగిన ప్రజాప్రతినిధుల
గుట్టు రట్టు చేసినందుకు
మీడియాకు శిక్షవేయాలనే ప్రశ్న

జీవితమే ఒక ప్రశ్న
స్త్రీలంతా ప్రేయసులే, వయసుతో ప్రమేయం లేకుండా
రెండేళ్ళ పసిమొగ్గపై అత్యాచారం
కన్నకూతురిపై తండ్రి అత్యాచారం
కాశ్మీర యువతిపై మిలిటెంట్ల అత్యాచారం
విద్యార్థిపై ఉపాధ్యాయుని అత్యాచారం
కోమాలో ఉన్న రోగిపై డాక్టర్ అత్యాచారం
స్త్రీ ఉనికిపై ప్రశ్నల అత్యాచారం
నైతిక విలువలే అనైతికమవుతున్న సంధికాలం



స్త్రీశక్తి చైతన్యమవ్వాల్సిన యుగపరిణామం
ఆకాశంలో సగమంటూ నిరూపించిన కల్పనా చావ్లా
అధికారంలో సాధికారత పొందిన కిరణ్‌బేడి
క్రీడారంగంలో రికార్డయిన పి.టి. ఉష కాదు
శ్రీలక్ష్మి, గుణాశవాణీ హత్యాకాండలే కాదు
అయోనిజ సీతలా కష్టాలనుభవిస్తున్న స్త్రీలంతా
మాంసాకృతులుగానే గుర్తించబడ్డన్ని రోజులు
స్త్రీ విలాసవస్తువుగాను...
బానిస రూపంగానూ
అర్థికార్జనకు యంత్రంగానూ
చూసినన్నాళ్ళు - చట్టాల్లో సవరణ కానన్నాళ్ళు
అరాచకాలు పునరావృతమవుతుంటాయి
దేశాన్ని తల్లిగా దేశభక్తి ప్రదర్శించినా
ఆదిశక్తిగా దేవతను చేసి పూజించినా
అంగడి బొమ్మను చేసిన దౌర్భాగ్యం
విజ్ఞులకీ, విద్యావంతులకీ, కవులకీ, కళాకారులకీ
ఈ పాపం తలాకొంచెం కాకమానదు కదా?

***

## 30. మనవంతు ఎంత

గురువు జాతిగౌరవాన్ని నిలిపే తరువు
జ్ఞానకుసుమములను పెంచి పెరువు
మానవతా విలువలకు మేరువు
చిరుతప్రాయపు వెలుతురులకు హేతువు
సునామీలా మారగల జ్ఞానధనవంతి

విద్యా దానం చేసే గురువుచే గర్భదానం ఏమిటి
మైనారిటీ తీరని బాలికలు బాలింతలుగా మారటం ఏమిటి?
కవులం, పండితులం, మేధావులం మనం చేస్తున్న దేమిటి?
మనకు రావలసిన రాయితీల కోసమే మన స్పందనా?
జాతి నిర్మాతలమైన మనం జాతికి తలవంపులౌతున్నామా !
మహిళ వయసుతో ప్రమేయం లేకుండా
మాంసపుముద్దలా ఎందుకు కన్పిస్తుంది?

నైతిక విలువలకు లోపం
వ్యంగ్య వ్యాఖ్యానలకు ఆదేశం
ఆరాచక కార్యాలు నిత్యం
రాక్షస కృత్యాలు బహుళం
అవుతున్న ఈ తరుణంలో
మనలో విలక్షణ లక్షణాలు లక్ష్మణరేఖను దాటనీయక
మానవ సంబంధాల పేకువుకు
ఉదతలా ఒక రేఖువు నందింపవచ్చుగా
ద్రోణాచార్యునిలా, పరశురామునిలా, ఏకలవ్యునిలా
పుత్రులుగా, శిష్యులుగా వుండి గురువులౌదామా
మనలోని ఉదాసీనతను త్యజించి
కర్తవ్యమును మేల్కొలుపుదామా
మనమెంతో పొందిన ఈ సమాజానికి
మనవంతు సాయం అందిద్దామా !

*** 'ఉపాధ్యాయ పథము' కవితా సంపుటి – 2007



## 31. మనోరాగం

నీకోసం ఎదురుచూస్తున్నంతసేపు - నీవు రావేమోనని బెంగ
నా ఎదురుగా ఉన్నంతసేపు – వెళ్ళిపోతావని బాధ
వెళ్ళిన తరువాత – మళ్ళీ ఎప్పుడొస్తావోనని దిగులు
నీవు అనుక్షణం నాముందే ఉంటున్నా దూరవు
నా స్వప్నలోకాలలో సహచరివి నువ్వే
ప్రియా నువ్వంటే నాకెందుకు యింత యిష్టం
వసంతకోకిలకు మావిచిగురుపై ఎందుకు మక్కువ
ఆషాఢమేఘాలపై ఇంద్రధనుస్సు నెమలికెందుకు కోరిక
ముత్యపు చిప్పకెందుకు స్వాతి చినుకుకై నిరీక్షణ
సాగరతరంగాల కెందుకు వెన్నెలకై ఆరాటం
ఇదేనేమో ప్రకృతి పరమరహస్యం
కిలకిల రావాల స్వాగతాలు నాకు ఆనందం
మౌనరాగాలాపనలు నీకు ఆనందం
తలపుతరంగాల స్నానాల ఆరాటం నాది
మౌనముద్రల చిత్రాల నిర్వేదం నీది
నాలోని నీవు నామండి విడిపోయి
నాముందు నిలిచి శాసిస్తూ – సంభాషిస్తూ
ధిక్కరిస్తూ, తిరస్కరిస్తూ, నిందిస్తూ
నాకు దూరంగా పరుగిస్తూ, నన్నే వీక్షిస్తూ
నేనిప్పుడు విరాగిని - అయినా నీ స్మృతుల సరాగిని
నీ రాక కోసం బెంగ – బాధ – దిగులు - ఇవేవీలేవు
నేనే నిర్వికారమయినపుడు నాలో వెరవడానికేమున్నది
నే నిస్సంగుడను సంగమాల ప్రతిపాదవేది
క్షణం క్షణం మరణిస్తున్న నాకు మరుభూమితో అనుబంధం
మరోసృష్టి కోసం ప్రాణాల ప్రస్థానం నాది -

***

## 32. సంజీవినిని ఎవరు తేవాలి

రకరకాల పెట్టెలు మాట్లాడుతున్నాయి
మనుషులు మాట్లాడుకోవడం మానేశారు
యంత్రాల మంత్రాల డబ్బాలకు కళ్ళు అతుక్కుంటున్నాయి
తెల్లవారుఝాము పదకొండు గంటలకు సూర్యుడొస్తాడు
ప్రపంచం పరుగెడుతుంది. నే వీక్షిస్తున్నా
ఒమేగా పుష్పవికాసం గురించి ప్రశ్నించే బిడ్డకు
సమాధానం చెప్పలేని తల్లి అజ్ఞానురాలు
'ఇంటర్నెట్' సాలెగూటిలో చిక్కిన ఈగలు మనుషులు
పక్షుల కిలకిలా రావాలు రింగ్‌టోన్‌లో మాత్రమే
చెట్లులేని మానవ ఎడారిలో పక్షులెక్కడివి
భ్రమించలేకపోయినా, పోషించలేకపోయినా
చంపడమనేది సమస్య పరిష్కారమయింది
కరెంటు తీగ తగిలిన కాకుల్లా రైతులు రాలుతున్నారు
ఆత్మహత్యలతో పనేంటి
ఋణానుబంధాలు తెలియట్లేదు
బ్యాంకు ఋణాలు తప్ప...
పన్నెండేళ్ళ పసివాడికి కండోమ్ అవసరమయింది
ఎయిడ్స్ ప్రచారఫలితం మరి
అమ్మానాన్న అవసరం అవసరాలు తీర్చటకే
ఈమెయిల్ చాటింగ్‌లో వాళ్ళు శత్రువులు
స్వార్థం మాత్రమే కళ్ళుతెరిస్తే
ప్రతి విషయం మనకనవసరం
అసమర్థత ఈర్ష్య పడితే కాలకూటవిషం
అలసత్వపు సమ్మోహనాస్త్రంతో మూర్ఛిల్లుతున్న మనకు
సంజీవినిని తెచ్చేదెవరు?

❁❁❁



## 33. నిఘా

కన్నులపై నిఘా - చూపులపై నిఘా
పెదవులపై నిఘా - నవ్వులపై నిఘా
చేతులపై నిఘా - రాతలపై నిఘా
కలలపై నిఘా - కవితలపై నిఘా
భావాలపై నిఘా - అనుభూతులపై నిఘా
నడకపై నిఘా - నీడలపై నిఘా
ఇంటిపై నిఘా - ఇంటిపొంటరుపై నిఘా
సెల్‌ఫోన్‌పై నిఘా - మెసేజ్‌లపై నిఘా
స్నేహంపై నిఘా - స్నేహితులపై నిఘా
మాటలపై నిఘా - మమతలపై నిఘా
మొత్తం మీద అన్నింటిపై నిఘాతో నిషేధం మొదలు
కుట్రలు, స్వేచ్ఛను హరించే కుట్రలు
భర్త అంటే భరించేవాడు, బాధ్యత వహించేవాడు కాక
భర్త పదం బాధించేదిగా మారినపుడు
భర్తే జీవితకాలపు సమస్య అయినపుడు
అవమానాలకు అనుమానాలకు ఆస్కారమయినపుడు
పనికట్టుకుని ప్రతిసారీ పదిమందిలో నావ్యక్తిత్వపు బట్టలూడదీస్తుంటే
రక్షించవలసినవాడే భక్షకుడవుతుంటే
అమ్మ వద్దు, అక్కవద్దు, తమ్ముడువద్దు, బిడ్డవద్దు, కొడుకువద్దు
కోడలు వద్దు, అల్లుడు వద్దు, స్నేహితులు వద్దు, శిష్యులు వద్దు
ఎవరితో మాట్లాడవద్దు, ఎవరూ రావద్దు, ఎక్కడికీ పోవద్దు
నాకు అన్నీవద్దు అనేది తనకు ముఖ్యమయినపుడు
నాకూ జీవితమే ఒక కర్మ్యా అయినపుడు
నాకీ జీవితం వద్దు - ఈ నిషేధం వద్దు - ఈ బానిసత్వం వద్దు

చస్తావని బెదిరింపులు - చంపుతానని వేధింపులు వద్దు
వద్దు అన్నప్పుడే ఆగి వుంటే
చదువుల లేవు – ఉద్యోగం లేదు
ఎవ్వరేరు - చివరికి నేనే లేను
రాత్రి రాదు అంటూ మృత్యువు ఒడికి నెట్టినపుడు
ఎందుకు పనికిరావంటూ తన అసమర్థత నన్ను ప్రతీకము చేసినపుడు
తన స్వార్థానికి రంగులద్దూని - నాకు రంకులు అంటగట్టినపుడు
ప్రతిసారి గోడకు కొట్టిన బంతిలా పైకి లేచా
దర్పణంపై పడ్డ కాంతిలా వెలుగులు చిమ్మా
ఒక్క పుట్టుకకే ఎన్ని మరణాలయితే
ఎన్ని ఎన్ని మరణాలయినా భరిస్తూ మళ్ళీ మళ్ళీ పుడుతూ...

***

సాహితీ ప్రమదా భద్రాచలం వారి
'కాళ్ళు' కవితా సంపుటి – 2007



## 34. మధురిమ

మనసే వెన్నెల మనసును గిల్లుతుంది
మగతగా ఉన్న మనసును తట్టిలేపుతుంది
మావి చిగురు తిని మత్తెక్కిన కోకిలలా
గొంతెత్తి గోల చేస్తుంది వెన్నెల
మందువెన్నెల మధురంగా ఉంది
ఎదను గిల్లి జోల పాడుతుంది
కొండ శిఖరాలను అలవోకగా
లోయల అందాలను అధికారంగా
సముద్రపు అంచులను సరసంగా
నది తీరాలను మమతగా
హిమధామంలా... మలయసమీరంలా స్పృశించింది

అరె ... ఈ వెన్నెలకు అలుపులేదు
పచ్చని పైరును, పరువాల పైటలను తడుముతుంది
వెన్నెల పరువాలకు ... పచ్చని అందాలను చుంబిస్తుంది
అరె.. ఈ వెన్నెలకు సిగ్గులేదు ... భయంలేదు
ప్రపంచమంతా తానే అయి విహరిస్తుంది
ప్రకృతి అంతా తానే అయి పరవశిస్తుంది
కాసేపు ప్రియునిలా రెచ్చగొడుతుంది
మరి కాసేపు ప్రేయసిలా సేదతీరుస్తుంది
సుమమనోహరం.. సుధామధురం ఈ వెన్నెల
అలసిన మనసుకు ఆసరానేనంటుంది
స్వర్గాధరిత వరకు ఊరటనిస్తుంది

కన్నీటి కాసారాలను సైతం కనుమరుగుచేసి
ఊహల ఊయల డోలలూపి
స్వర్గపు అందాలు చూపిన వెన్నెల
అయ్యో..! ఇంతలో ఏమయ్యింది
చంద్రుడు సన్నబడ్డాడా. ఈ చీకటి విస్తరించింది
కాటుక మేఘంలా అత్యాచారమా ఈ అంధకార సుడులెందుకు
అదేమీకాదు తారలతో సరాగాలకు
కొత్త దారులకెళ్ళాడు చంద్రుడు
వెన్నెలలా ఈ చీకటి శాశ్వతం కాదు
కాలచక్ర భ్రమణం మాత్రమే -

***



## 35. నాలో నేను

తరతరాల తమస్సులో
సంసార సాగరాన్ని ఏకాగ్రతతో ఈదుతున్నా
ఎదురీతలో అడ్డుతగిలింది.. ఏ రాయో అని ఆగి చూశా
నీ రూపు అస్పష్టంగా ఉంది
దశాబ్దాల నరకయాతనకు అంతరాయం కలిగితే
మరణమేమో అని కళ్ళు తెరిచా.. కాదు
నీ నవ్వు ఎంత మధురంగా ఉంది
గ్రీష్మఋతువు ఎండల్లో మరుగుతూ కరుగుతూ ఉన్నా
ఉన్నట్టుండి చల్లనిఛాయ
మేఘమేమో అని పైకి చూశా. కాదు..
నీ స్నేహం ఎంత హాయిగా ఉంది
వసంతమాసపు పూల వాసనలలో మత్తుగా నిద్రిస్తున్న
నా కన్నులపై మెత్తని స్పర్శ
ఏదో పువ్వని కళ్ళు తెరిచా.. కాదు
నీముద్దు ఎంత తియ్యగా వుంది
మధురూహలు లేక బరువుగా చల్లగాలికి వణుకుతున్నా
వెచ్చనివ్వని దుప్పటేమోనని వెతికా.. కాదు
నీ కౌగిలి ఎంత సౌఖ్యంగా ఉంది
కష్టాల వర్షంలో తడిసి ముద్దవుతున్నా
ఉన్నట్టుండి జల్లు ఆగింది. ఏ గొడుగని చూశా.. కాదు
నీ హృదయపు నీడ ఎంత మధురంగా వుంది
చల్లని వెన్నెలను కూడా అనుభవించలేక తపిస్తున్నా

చెవిపక్కన గుసగుసలు ఏ తుమ్మెదో అనుకున్నా.. కాదు
నీ వెచ్చని శ్వాసలు ఎంత బాగున్నాయో
ఊహాల పల్లకీలో ఊరేగుతున్నా
అమ్మగా నే వస్తావని ఒక సంశయం ఎవరని చూశా
నీ స్మృతి ఎంత అద్భుతంగా ఉంది
నీ మధురోహాలు, నీవెచ్చని శ్వాసలు, నీ ఆలింగనం, ఆ చుంబనం
ఆ స్పర్శలు, ఆ తపనలు, అల్లరి తలపులు
ఉక్కిరి బిక్కిరి చేసే స్మృతులు
మళ్ళీ నన్ను పసిపాపను కావాలనే కోర్కెను పోస్తున్నాయి
వాటిలో ఉన్న నిన్ను గుర్తించలేని నేను
నిజంగా గాంధారినే.

***



## 36. తల్లి

కట్టెలమ్మి కొడుకును కలెక్టర్ని చేసిన తల్లి
పత్తిచేలో పత్తి ఏరుతూ పత్తికాయలా మారినతల్లి
కొడుకు కోసం దూదిపింజలా తన బతుకునిచ్చిన తల్లి
ముగ్గుర్ని బిడ్డల్ని చదివించిన తల్లి ముగ్గుబుట్టలామారింది

వంటచేలో నాటువేసి, కలుపు తీసి, కుప్పనూర్చి
బిడ్డల చదువుకోసం కుప్పకూలిన తల్లి
మగాడితో సమానంగా ఇటుక బట్టీలలో పనిచేసిన తల్లి
పిల్లలను చదివించిన తల్లి

తాగుబోతు తండ్రిని సహించింది తల్లీతండ్రీ తానే అయి
డాక్టరు చదివించిన తల్లి
సమ్మెటపోటు వేసి బతుకు సాగదీసి
సంతానానికి జీవితమిచ్చిన తల్లి
ఏ పని దొరక్క ఒళ్ళమ్ముకొని పిల్లల తీర్చిదిద్దిన తల్లి

కలెక్టరు కొడుక్కి తల్లిబరువు
డాక్టరు బిడ్డకు తల్లి ఎరువు
యాక్టరయిన వాడికి తల్లి అరువు
మొత్తంమీద తల్లుల బతుకు అంధకారం

గత అనుభవాల పొరాలతో భవితకు దారిచూపిన తల్లి
దారితెన్నూ లేక అలమటిస్తుంది
గుడిమెట్ల దగ్గర కాలే బొచ్చెలా

దవాఖానాల వద్ద అనాథలా
నడుం వంగిపోయి కళ్ళు కానరాక
చావును ఆహ్వానిస్తూ రేపటి తరాన్ని ప్రశ్నిస్తూ
ప్రతి వీధిలో కనిపించే అనాథవృద్ధులు
ఆకలితో అలమటిస్తూ
అనుబంధం కోసం పలవరిస్తూ
పేగుబంధం కోసం కన్నీరుకారుస్తూ
రోగాలతో రొప్పులతో నిస్సహాయంగా
తన కడుపు మాడ్చుకొని బిడ్డకు జీవితమిచ్చిన తల్లి
డాక్టర్లు, యాక్టర్లు, లాయర్లు, రాజకీయనాయకులు
ఎదిగి మూలాలను మరచిన సంతానాన్ని ప్రశ్నించలేక
అన్నమో రామచంద్రాయని రోదించలేక
మధ్యతరగతి సమాజపు పరువుకోసం
బిడ్డలకు అపఖ్యాతిని తెచ్చుకోలేక
స్వతంత్రంగా చావలేక
దేశభవితను మౌనంగా ప్రశ్నిస్తూ...

***

'భావిత కవితా సంపుటి - 2007'



## 37. నా పాలిట పరబ్రహ్మం

జన్మదాత తల్లే అయినా జీవిత ప్రదాత తండ్రి
ప్రకృతి ప్రసాదించిన శరీరానికి ఆత్మనిచ్చే అతిథి తండ్రి
తండ్రి బింబమయి సంతుని ప్రతిబింబించి
ఈ లోకానికి ఆకారంలో అలంకారాలద్దే కళాకారుడు
తల్లిచ్చిన చూపుకు వింతలోకాన్ని చూసే ధైర్యానికి అర్థం చెప్పిన పండితుడు

పసితనంలో అరచేతుల వెచ్చదనంలో పొదిగిన పక్షి
వేలుపట్టి నడిపించి నడక నేర్పిన శిక్షకుడు
పడినచోట లేచి నిలిచేందుకు వెన్నుతట్టిన మార్గదర్శకుడు
మంచి చెడుల వీక్షించే జ్ఞానచక్షువు నిచ్చే ఆది గురువు నాతండ్రి
బ్రతుకు దారికి తోవచూపే నా నడవకు చుక్కాని

అమ్మ పెట్టే చిరుతిండ్లకు వాము, వెల్లుల్లి, ఉప్పుగళ్ళ కటి
చక్కెరకు పోని అజీర్తిని ఆమడదూరం తరిమిన వైద్యుడు
క్రొవ్వొత్తిలా కరిగి వెలుగును పంచి ఆర్థిక సమస్యలు పచ్చిపుండ్లలా
సలుపుతున్నా అలుపూ సొలుపూ లేక సరస్వతీ భిక్ష పెట్టిన దయామయుడు

హిమాలయంలా తలెత్తుకునే ఆత్మస్థైర్యాన్ని - నదీ జలాల్లా చొచ్చుకుపోయే ధైర్యాన్ని
ఆకాశంలా విశాలమైన ఆలోచనలను, అమృతంలా ప్రేమను పంచే ఔన్నత్యాన్ని
అనువుగాని చోట అణువులా ఒదిగిపోమ్మన్న యోగి నా తండ్రి
మౌనం కూడా మహాకావ్యమేనని మరో విప్లవానికి పిలుపునిస్తున్న విప్లవకారుడు
సుఖదుఃఖాలు వెలుగు నీడలని జ్ఞానజ్యోతిని వెలిగించిన గానుగనూనె దీపం
ఓడినచోట గెలుపును వెతుక్కొమ్మన్న యోధుడు - గీతార్థ సారము వినుడి

అన్న సోదరుడు.
జ్ఞాపకాలను త్రవ్వి పోసుకున్న ప్రతిసారీ
చిరుమొలకలా తలెత్తిన తలపు మా నాన్న
అప్పు భగ్గుమని గుండెలను కాలుస్తుంది
ప్రాణాలొడ్డి ప్రాణాలను కాపాడిన సాహసవీరుడు
వరద ముంపులలో తనతో పలుగురిని ఒడ్డుకు చేర్చిన గజ ఈతగాడు
సృష్టి బ్రహ్మదైనా జన్మ అమ్మయినా-అన్నీతక్క ఈ జీవితానికి కారణం నా తండ్రి
నరాల్లో నా జీవితపునాదులను వేసి
రక్తంతో నా బ్రతుకులో రంగులు పంచి
అస్థికలు కండరాలలో నాకు ఆకారాన్నిచ్చి
అన్నింటినీ మించి ఆత్మనిచ్చిన
బ్రహ్మ నాతండ్రి తానుబ్రహ్మం – నా పాలిటి పరబ్రహ్మం

***

స్వాతంత్ర్య దినోత్సవ నాటి ప్రచురణ
సాహిత్య ద్విమాస పత్రిక - 2008



## 38. ఉద్యమాల అవసరం

భ్రమరవనాల్లో భ్రమరాల భ్రమణం
సుందరనందన ఉద్యానవనాలలో ఉద్యమాల అవసరం
ఏ దేశమేగినా మనం చూడగల్గింది దేహసౌందర్యం
కండరాల సౌష్టవం, చర్మ కాంతులే అయితే
ఏ సందులోనో, ఏ గుడిసెలోనో ఏ అవసరంలోనో
ఏ ఆకలిలోనో, ఏ ఆహారంలోనైనా ఒకటే
కన్నె, ముదుసలి, బాలింత, వయసుతో పనిలేదు
వావివరసలు అవసరంలేదు. దేహం ముఖ్యం
దేహం ఆకలి.. అందాల వరవడి

ముఖానికి ముసుగు, ప్రవర్తనకు ముసుగు
నవ్వులకు మంటకు, నడకకు ముసుగేసి
మోసంయుత కోరిక అవసరంలేదా?
అందమైన శరీరంలో అంకురించిన అగుపించని వైరస్
నిన్ను నమ్మిన నిన్ను మాత్రమే కలిసిన భార్య
నీ రూపానికి, నీ వంశానికి, నీ జీవితానికి
మరుపసొత్తులు నీ వారసులకు శిక్ష వంటిది
మృత్యుభయంకరమైన నీ జాడ్యం కాదు

పరిధి దాటితే చేయలున్నా ఏం చేయగలం
ఈ జీవితం అశాశ్వతం – మన ఉనికి శాశ్వతం
జీవితంలో లేదా శాశ్వతంగా
మానవాత్మకన్నా ముఖ్యం కాదు జీవితం

ధర్మాన్వేషణ, సత్యాన్వేషణ, ఆత్మాన్వేషణ వదలి
దేహాన్వేషణే నీ ధ్యేయమయితే

నీ చూపు, ఆలోచన, మాట, పని, సర్వం
శరీరాల అన్వేషణ..
ఏ సంజీవినితో ప్రక్షాళన కానిది
దశాబ్దాలు, శతాబ్దాలుగా మారినా
ప్రపంచంలో మనం అగ్రగాములం కావటానికి
ఏలాటి సంహార రోగాలయాలే కారణం

***



## 39. తిరోగమనం

ఇది ప్రపంచం ఎంత ప్రదర్శనశాల
మన తప్పులను విమర్శించినపుడు
తల్లి అయినా అత్యంత ఏహ్యపదార్థం
మన అజ్ఞాన వీక్షణలో ప్రపంచమంతా అజ్ఞానమే

మాటకారితనం నందిని పందిగ చూసే నైజం
స్వంతరక్తంలో పరాయితనం
శూన్య జనారణ్యాలు..
మానవత్వపు విలువలు ఆవిరయ్యేతీరు
స్వార్థం కాస్మెటిక్ సర్జరీతో నిస్వార్థపు రూపు
మేకవన్నె పులులు.. గోముఖ వ్యాఘ్రాలు
ప్రేమ కూడ హింసరూపమెత్తినపుడు
అత్యాచారాలు హత్యాకాండలై
నిజాయితీని వ్యతిరేకిగా చూపే ప్రయత్నం
తప్పొప్పుల తేడా తెలిసేందుకు
స్కానింగ్‌లు, పోస్టుమార్టమ్‌లు అవసరం
కుటుంబ మూలాలు కదులుతున్నాయి
గుండె కవాటాలు మూతపడుతున్నాయి
ఎవరికి ఏమీ తెలియడం లేదు, అంగాంగం అదృశ్యం
యాంత్రిక ప్రపంచంలో యంత్రాలతో కాపురం
ప్రాణం ఆగిపోయినా శవాలు నడుస్తాయి
రాత్రుల్లో పని, పగటి నిద్ర కొందరికి శాపం
టి.వి.లకు కళ్ళు అతికించి మెదళ్ళు మొద్దుబారి కొందరు
చేయటానికి పనులే ఉండవు. జీవితమంతా టైమ్‌పాస్
దేనికీ దేనితో సంబంధం ఉండదు అంతర్యంలో
అవసరాలు తీర్చే "వికారాలు"న్నపుడు శ్రమించడం పిచ్చితనం
సీతాకోకచిలుక గొంగళిపురుగుగా మారే తిరోగమనం

***

## 40. కాలాన్ని జయిస్తూ నేను

కాలాన్ని జయిస్తూ నేను
ఒక తునకిలా విస్తరించాల్సిన నేను
నేను లేనితనం శూన్యమయిన నేను
ఒక సామాజిక సజీవ సమాధిని
నాచుట్టూ నా వాళ్ళు నా మనుషులు నాకుగోడలా
ఖాళీగ్లాసులా, ఖాళీ కుర్చీలా నేను
ఒక్కొక్క చినుకు ఒక్కొక్క సెకను
నాలో నేను తడిసి నన్ను నేను తడుముకోవాలి
గడిచిన కొన్ని దినాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు
దీర్ఘశూన్యమయిన నేను నన్ను నేను పూరించుకోవాలి
పెనంపై పేలిన పేలపుగింజనై, ఎగదన్నుకు వచ్చే భూగర్భజలమై
గుండెగోడల ఊటతో జీవిస్తున్న గుర్తు
మరణించకుండానే జీవిస్తున్నట్టు ఋజువై
ఒక విత్తనమై అంకురించి, ఒక కొమ్మై చిగురించి
ఎంతో ప్రళయించుకొని – నాలో నేను విస్ఫోటించి
అడుగు, నడక, జీవితం మధ్య సంబంధాన్ని కూర్చి
దారి, గమ్యం, లక్ష్యం, దూరం, వేగం, అవసరం రంగులద్ది
ఇప్పుడు సమయం నాకు వాహనం
కొన్ని దశాబ్దాల జీవితాన్ని ఒక్క దశాబ్దంలో జీవించాలి
ఫీలగుడ్ అంతా బాగుందనే భ్రాంతిని
ఉప్పెనలా అత్యంత ఉధృతవేగంతో విజృంభించాలి
గుండెలోయల్లో పుట్టిన కోరికల కొండనై ఎదగాలి
కొమ్మల్లో పక్షుల ఆకాశంలో విహారమై



ఇప్పుడు దశాబ్దాలు నాముందు మరుగుజ్జులై
అతిదైనందిన జీవితంలోంచి బయటపడి
వార్ధక్యం సరిహద్దు చేరేలోపు
యుద్ధప్రాతిపదికన అత్యవసర యుద్ధాలు అనంతం
నా దగ్గర నాకోసం కన్నీళ్ళు ఇంగిపోయాయి
పిడికెడు గుండెలో అనంత సాగరాలు ఉప్పొంగుతున్నాయి
ద్వేషానికి మందు ప్రేమనై, దేహంతో దివ్యత్వానికై మంత్రమై
గుర్రకాళ్ళ మీద వేసే లోకాన్ని కాల్చే అగ్నినై
కాలువ లాంటి నేను కాలికనై –
తొన్నాయి మొక్కను చేయబడిన నేను
వటవృక్షంలా ఊడలతో శాఖలతో విజృంభించాలి
విశ్వంతో స్పర్శించాలి – మరణంతో విస్తరించి
నేను నిజంగా నేనై జీవించాలి

***

'ఆంధ్రజ్యోతి' దినపత్రిక
తేది : 01-08-2007

## 41. అందమైన అబద్ధం

భర్త అనే పదం బాధలకు పర్యాయపదమై
భరించడం అనేది మన జీవితమై
బాధలకు మూలాలను వెతికినపుడు
అందమై, బాధ్యతయై నిలిచేది భార్య

ఆలిగా అలుసై అసమర్థతను భరించేది
ఇల్లాలిగా ఇంటెడు చాకిరికి బానిసయి
భరింపరాని నేరమయిన వరకట్నానికి బలిపశువు
ఆపలేని మానసిక రుగ్మతకు నోచిడా అస్వతంత్రం

మరువలేని మనుస్మృతులకు మగువే మరుగం
ముదురుతున్న హెచ్.ఐ.వి. కి అధికారికమయిన అనువు
అడుగంటుతున్న ఆత్మస్థైర్యం నిండిన
భయితోల పలువబడేది భార్య

ప్రతివ్యక్తి వెనుక విజయమైన స్త్రీకి
తన అపజయానికి మాత్రం కానే కారణం
అవిటివాడి పెళ్ళాం అందరికీ వదినే
అసమర్థుని పెళ్ళాం అవమానాల నెలవు

ఎన్నిమంటలలో మసిన రాలిన నవ్వు
ప్రతినిత్యం వాడిపోయే పువ్వు
మరో తరానికి మొలకలను రువ్వు



విద్య, ఉపాధి, ఉద్యమం ఒక పార్శ్వం
అర్థం, కామం, మోక్షం, మరో పార్శ్వం
తరతరాల అందుబాటు
తరగదాని పొందుబాటు
మల్లెల పానుపు
రేపటి మానవతకు మార్గం
నిన్నటి అణిచివేతకు సాక్ష్యం
నేటి తిరుగుబాటుకు బావుటా
పత్ని అన్నా అర్ధాంగి అన్నా
సహవాసి అన్నా, సహచరి అన్నా
ఏదయినా రేపటికి, అణిచివేతకు
కొలమానం 'భార్య'.

***

## 42. మృగం

ఏ జంతువుకు లేని సౌఖ్యం రెండుకాళ్ళ మృగానికి ఉంది
ఆడ జంతువు అనుమతి లేక అది సంభోగించదు
కాని మగవాడికి ఆ అనుమతి అవసరంలేదు
చూలుతో ఉన్న ఆడజంతువు వద్దకు సుఖం కోసం మగజంతువు చేరదు
మరో జంతువు, కాని మనిషి అలా కాదు
పురిటినొప్పులు వచ్చేవరకు ఆరాటంతో సుఖిస్తాడు
అవకాశం దొరికితే తూర్పు కూడా వదలడు
ఋతువులకు చిత్తకార్తె ఉన్నట్టు ఒక్కొక్క జాతి జంతువు
కొన్ని ఋతువుల్లోనే శృంగారిస్తాయి కాని
మానవమృగం ఏ ఋతువులోనైనా
పగలు, రాత్రి తేడా లేకుండా సంభోగానికి తయారు
ఏ ప్రాణికి, జంతువులకు లేని హక్కు మానవత్వమున్న మనిషికి ఉంది
పెళ్ళామయితే చాలు ఎన్ని హింసలయినా పెట్టవచ్చు, ఏమైనా చేయవచ్చు
ఆకలితో మాడ్చవచ్చు, అనుమానంతో అవమానించవచ్చు
కత్తులు పెట్టి పొడవచ్చు నెత్తురు కళ్ళ చూడవచ్చు
అడిగేవారుండరు – ఎవరికైనా చెప్పినా వినేవారుండరు
అణిగిమణిగి ఉండటం ఆడలక్షణం – ఏ హింసనయినా భరించడం క్షమాగుణం
కన్నతల్లిదండ్రులు – తమ కన్నపిల్లలే ఆమెకు సహకరించరు
చట్టాలు, శాసనాలు నేతి బీరకాయలో నెయ్యిలా న్యాయం చేస్తాయి
మూడు సింహాల క్రింద శాంతి భద్రతతో లేచిపోతుంది
గువ్వగూడును వదిలి ప్రాణం ఎగిరిపోతుంది
వచ్చిన తర్వాత కూడ కాకిలాగ పొడుస్తుంది లోకం.

***

'[illegible]' - 2007



## 43. బాలల ఉత్సవం

పిల్లలంగారునిరుల్లో ఉత్సవం – బాలల బ్రహ్మోత్సవం
మరచిపోతున్న సంస్కృతికి, మరుగుపడుతున్న సృజనకు అమృతోత్సవం
రామభద్రుని క్షేత్రానికి చేరువలో జరిపిన – బాలల దినోత్సవం
స్నేహితుల సుందర వనవిహారం ఎంత ఆహ్లాదం
భావ వీచికలతో అనుభూతుల దీపికల ఊరేగింపులు
బాల్యపు సుఖాల సుగంధాలు – శైశవ సాహసాల ఆశల పర్వతాల ఆరోహణలు
ఆలోచనా విహంగాల విహాయస వీక్షణాలు – హరిత ధ్యానాలు
ఆనందతాండవాలు
కళ్ళముందు కదలాడి కథలు అల్లాయి
మరోసారి నే గొల్లభామనయ్యాను
గోపికలా గోపాలునితో సరసమాడాను
గోంగూర నృత్యంలో కోడలినయ్యాను
బంజార నాట్యంలో గజ్జెలతో పాటు దరువుగా మోగాను
ఇట్లా ఎన్ని నృత్యాలు, ఏవి ఏమని చెప్పగలను
ఇన్ని బాల్యపు భావావేశాలను తట్టిలేపి
స్మృతులతో కలిపి – ఊహలతో ఊయలలూగించాయి
ఎందరో బాలలు అందరి వదనాలలో ఆనందడోలలు
ప్రతి బాల ఆనందం నేనే అయిన అనుభూతి
నాలో వర్ధిల్లుతున్న సుందరమూర్తికి కవితాభివందనాలు
మధురస్మృతిగా ఆచేతనలో వివశనై
మరో ఉత్సవానికి రామేశుని కార్యంలో ఉడుతనౌతా
శాస్త్రీయ నృత్య ఆహార్యంతో బాలలు రంగు రంగుల సీతాకోకచిలుకలు
జానపదులవలె విలక్షణ సుందర కుసుమాలు
ఇంద్రధనుస్సును మించిన రంగు రంగుల విరునవ్వుల దివ్వెలు
ఇన్ని పూవులను ఒక చోట చేర్చిన వనమాలికెంతటి గొప్ప అభిరుచి

ఇది రాజసూయం, అశ్వమేధం కాకున్నా
దేవతల తరానికి పుత్రకామేష్టియాగం
పిల్లల రాజ్యానికి కళాత్మక పునాదులు ఎంతో అద్భుతం
వేల జీవితం బాల్యస్మృతులు మిగిల్చిన ఘనత అమోఘం
భావి సమాజానికి చేసిన మానసిక శస్త్ర చికిత్స బాలలను మలిచే మరమ్మత్తు
ఈ ఉత్సవంలో నేను ఒక ప్రేక్షకి నయినందుకు ఆనందం
అది నా జన్మకు బ్రహ్మానందం

***

[illegible]
'బాలోత్సవ్' - 2005 కొత్త



## 44. ఏదైనా ఎవరైనా

నగ్నత్వమొక్కటే కారణం కాదు సిగ్గుపడటానికి
అవమానాలు అనుమానాలు ఏవైనా కావచ్చు
అత్యాచారమే చేయనక్కరలేదు మనిషి. సజీవ శవాన్ని చేయడానికి
మానసిక శారీరక హింస చాలు
పరులెవ్వరూ రానక్కరలేదు అత్యాచారాలు చేయడానికి
తండ్రి కావచ్చు, మామ కావచ్చు, అధ్యాపకులు కావచ్చు
హంతకులే రానక్కరలేదు ప్రాణం తీయడానికి
డాక్టరు కావచ్చు, డ్రైవరు కావచ్చు అజాగ్రత్త చాలు
హత్యలే చేయనక్కరలేదు ప్రాణిని అంతం చేయడానికి
డాక్టరు కావచ్చు, నర్సు కావచ్చు, నానమ్మ కావచ్చు ఆడపిండంకదా
దొంగలే కానక్కరలేదు దోపిడీ చేయడానికి
అధికారి కావచ్చు, అల్లుడు కావచ్చు అవినీతి చాలు
కారణము, దోషము ఏదీ అవసరం లేదు ద్వేషించడానికి
అసూయ ఒక్కటి చాలు నాశనం చేయడానికి
తీవ్రవాదే కానక్కరలేదు తిరగబడటానికి
పిల్లి చాలు పులిలా మారుతుంది సహనం చస్తే
ఆయుధాలు, అధికారాలు, అక్కరలేదు అన్యాయాన్ని ఎదిరించడానికి
ఆత్మవిశ్వాసం ఒక్కటి చాలు

***

'భూమిక' [illegible] - [illegible]

## 45. సమీనాలా ఎందరో

పడమరన సూర్యుడు - చెరువులో ఈతగొడ్తున్నాడు
నాలాగే గతంలో మునిగిపోకుండా
గుర్తుకురాని విస్మృతిలా మిగిలిపోకుండా
నా బాల్యం నాకుండే - నాకు తెలియకుండా మాయమైంది
గుల్లేరు దెబ్బతప్పించుకున్న కాకిలా .. ఎగిరిపోయింది
మిగిలిదంతా నెత్తుటివాసనే
స్పృహలను ఎన్ని రకాల సబ్బులతో స్నానమాడించినా
ముక్కుకు చేరక మనసుకు తెలిసిన పుండు వాసన

'యవ్వనం' వచ్చినట్లే తెలియకముందే దోచబడింది
కన్నులకు తెలియకుండా కలల ప్రవాహం జారినట్లు
దగ్ధం చేసినా ఆగని 'అవినీతిలా' 'మద్యపానంలా'
నా"దేహం" కూడా "విదేశీమారకద్రవ్యం" అయింది.
మనిషి పశువుగా మారినట్లు
సాక్ష్యంగా మిగులుతున్న నీచువాసన

వృద్ధాప్యం తరుముతుంది ఉగ్రవాదంలా
మనతోనే వుంటున్న మనవాళ్ళు
పుస్తకాల్నుండి బాంబులా పేలిన మగవాళ్ళు
మనకు తెలియకుండానే మనలో భాగాలై
మనను విభాగిస్తున్న వాసన
చెమటకంపు, నెత్తుటికంపు, నీచు కంపుకలిసిన
దౌర్భాగ్యపు కంపు.
ఆవాడు.. ఈవాడు.. ఏవాడూ..
నేను ఆడదాన్ని ... ఆడినదాన్ని



ఎదురాడిన దాన్ని
ఎదురాడిన ప్రతిసారి ఓడినదాన్ని
జల జల రాలిన అశ్రుధారలా
కదకదలాడిన శుక్రకణ సందోహంలా
భగ భగ పొంగిన రక్త ప్రవాహంలా
నే ఉద్భవిస్తున్నా
నా కన్ను నేనే పొడుచుకొని
ఆకంటి వెలుగుతో దీపం ముట్టిస్తున్నా
నేను "సమీనామ్" - సమజీ కాలేదా?
నా నాన్నదే దోచబడినదానను
ఆడవాళ్ళకు సమస్యలేమిటి
"ఆడవాళ్ళే సమస్య" అనే 'నాసమజ్' గాళ్ళకు
సమాజంలో ప్రతిచోటా నేనే
తాబేలులా నీలో నీవే ముడుచుకోకు
తలెత్తు ఆకాశం నిండా అష్టూడు ప్రశ్నిస్తూ నేనే
సముద్రమంత సమస్యలతో
సూర్యుడిలా ఎదురీదుతున్నా
సూర్యుడు - నేను - సత్యం
నేను - నా సమస్యలు - నిత్యం
నా కనురెప్పలు కత్తులుగా ఒక నిర్విరామ యుద్ధం

***

(తేది : 04-06-2007 రోజున TV-9 లో చూసిన సమీనా ఉదంతాన్ని మానవస్ఫూర్తి స్పందన)

## 40. వంద/వంద=?

పసిమేకలను బందెలదొడ్లో వేసి
పెద్దపులుల కాపలా
తెల్లవారుజామున నాలుగుగంటలకే బ్రహ్మముహూర్తం
మా బాల్యం చట్టుబండలు కావటానికో మంత్రం
గొర్రెల మందలో నేనో గొర్రెపిల్లను
నాకు "ర్యాంకు" ల తోక పెరగట్లేదు
నే చదివింది మెదడుకు చేరక
ముక్కున కరుచుకొని
ముచ్చటగా దులిపేయడమే
నా చర్మంపై మీరు మొలిపించగల్గిన 'బారు'-
గడియారంతో అంకెలతో - మార్కుల జాబితాల పోటీ
వంద కై వంద (100/100) కోసం అమ్ముడుపోతున్న విలువలు
నేనో పసికూనను - పసిడి కొండలతో కొలవలేను సరస్వతిని
వీధిబడి చదువుల్లో నేర్చిన మానవత్వం
'కార్పోరేట్' చదువుల్లో మృగ్యమైతే
నాకు 'మీ' తో పోటీ సరిపోదు
వేలమందిలో వందమందికి - మార్కులతో మేధనుకొలిచి
వస్తువులుగా బాల్యాన్ని గ్రేడింగ్ చేసి
కొంచం కొంచంగా మా సృజనను 'కండిషనింగ్' చేసి
ఓటమిని అంగీకరించలేని అవిటితనం మా కలవర్చి
సంవత్సరాంతాన మార్కులుగా మనుషుల మూల్యాంకన
ఏడాదంతా మీరు సిద్ధం చేసిన సుదీర్ఘ ఆత్మహత్యల రంగం

మా జీవితాల కొలబద్దల నిర్ణయం మీకెవరిచ్చారు?
మా ప్రాణాలు తోడే హక్కు మీకు ఎలావచ్చింది?
మా మెదళ్ళను కేవలం మాంసపుముద్దలు చేసి



మనసుల్లో ఏ స్థితికాని 'చంచలత్వం' పోసి
'టెక్నికల్'గా సాధించిన ప్రగతి ప్రయోగాలు నూకంటగడితే

నాకు సమ్మతం లేదు ...
నీ పోటు నాకు సమ్మతం లేదు...
మా అయ్యల డబ్బుల సంచులు - మీకు కొమ్ములు మొలిపించి
మీ అహంకారం మా బతుకుల్ని కుళ్ళ బొడిస్తే
విద్యాబోధన పేరుతో మీ హింసను..
ఆపే చట్టం మాకు తెలవదు
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం – ఆరు కోర్సులతో అరంగేట్రం
పేరేమో సుందరమ్మ - అమ్మాయి వంటిల్లో - పెండ్ల వాకిళ్లో
'జాలీ' చదువుల్లో "బయోటెక్నాలజీ"ల్లో
మన దేశం, మన భాష, మనసు, మానవత్వం బోధన వద్దా?
పేరు గొప్ప, ఊరుదిబ్బ
చదువును కొలిచే మీటర్లు ర్యాంకులా?
సాధనకు మీటరు సంపదా?
ప్రగతికి కొలబద్ద విజయమేనా?
మరి... ఆత్మస్థైర్యానికి అర్థం చెప్పేదెవరు?
ఓటమిలో నిలబడటం ఎవరు నేర్పాలి?
ఫలితాలొచ్చిన మరుక్షణం మీడియా, చిలుకపలుకులతో
ఊదరగొట్టి - మా నెయ్యిని మా నెత్తిన్నే పెట్టే మాయాజాలం
వాటికుంటే జాలుపాకు తినొచ్చు
మీ భాగ్యానాల్లో మా బాల్యాన్ని బంధీ చేయకండి
మా బతుకులు బుగ్గిపాలు చెయ్యకండి
అయ్యవార్లూ.. మా వాళ్ళకు
అరచేతిలో వైకుంఠం ఆశచూపడం ఆపండి
లేదంటే నల్లబల్లలు ఆయుధాలవుతాయి
కంప్యూటర్‌వైర్లు ఉరితాళ్ళవుతాయి
హత్య, ఆత్మహత్య ఏదయినా మారణహోమమేకదా !
మా బుడాసుబంధం - మారణహోమమా !

***

## 47. ఒక ముఖం – ఎన్నో ముసుగులు

ఒక్క ముఖానికి ఎన్ని ముసుగులో
ఒక్క మనిషి ఎన్ని ముఖాలు తొడుక్కుంటాడు
నటించలేని అవిటితనం కూడా ఆనందమే
భ్రాంతి ఎప్పుడూ సత్యాన్ని చెప్పదు
కల ఎప్పుడూ నిజాన్ని పలుకదు
అనుభవం చెప్పే పచ్చి నిజాలు
బాలింత శరీరపు నలుపులంత నిజం

ఆస్వాదించగలిగితే పిచ్చితనమంత సుఖం మరోటిలేదు
స్నేహం ఒక రకం పిచ్చి
ప్రేమ మరో రకం పిచ్చి
భ్రమల తెరలు గాలి తెమ్మెరలకు తొలగవు
కంటిని కరిగిస్తూ వచ్చిన అశ్రువై
సమాధిని పగులకొట్టుకొచ్చిన ఆత్మై
భూమిని చీల్చుకొనివచ్చిన అంకురమై
వాస్తవాలు బొర్ళులా పొడుచుకు వస్తే బాధేమరి
చీకటిని తరిమే కాంతై
అపోహలను ఛేదించుకు వచ్చే సత్యం వేదన
స్నేహం రాజకీయమై – ప్రేమ నాటకమై
జీవితవరదరంగం తుమ్మ ముళ్ళ గజ్జె
ప్రతిపావుకీ ప్రతి ప్రొద్దికీ ప్రతి ఘడియ గండమే
బలిపీఠం ఏదైనా పునరావృతమయ్యేది చరిత్ర పాఠాలే
ప్రతి మనిషి ఏదో ఒకరోట
కట్టుకొయ్యకు కట్టిన బలిపశువే
బంధాల సాలిగూటిలో ఊగే



మనిషి తపించేల కావే
తన ముసుగులను ఒక్కటొక్కటిగా చింపుకుంటూ
ఒక ముఖంలో అనేక ముఖాలను ఐక్య చేసుకొని
ఒక్కొక్క ముఖం ఇటుకల్లా పేర్చి సిమెంటు ఆవరం చేసినట్టు
ఒకే కట్టడంలా ఒక్క ముఖంతోనే మనిషి
ఏ ముసుగులేని మనసుతో
తల్లిగర్భం నుండి వచ్చిన శిశువులా
తడితడిగా, ఆర్ద్రంగా
పచ్చి పచ్చిగా, స్వచ్ఛంగా
మెత్తమెత్తగా, ఆర్తిగా
దాహం మోహం లేని పొదరింపు మనసుతో ఉంటే ఎంత బాగుండు.
మొగిలి పూరేకుల్లా అయినా
గరుగ్గా గీరుకునే సుఖం నాకొద్దు
సౌందర్య వంతమైన హింసనాకొద్దు
బాధించేప్రేమ వద్దు –
భ్రమల మేఘాలు భళ్ళున తెరుచుకుని
వాస్తవం చెళ్ళున బహిర్గతం కావాలి
మనసు ఎడారులనుండి పెదవుల తీరాలకు ప్రవహించే
అద్భుత సంపద
అవమానాల అగ్నిలో కాలి
అనుమానాల సముద్రంలో తేలి
ముసుగులేని జీవితంలా
నేను మనిషిని.. నాకు ఒకే ఒక్క ముఖం
ఒక్క నవ్వు చాలు –

***

## 48. శూన్య పరిపూర్ణలోకాన...

అనుభూతులు పంచుకుందామని
నిన్ను ఆహ్వానిస్తాను
అపనమ్మకాలతో ఆపేసింది
వద్దేలా చెప్తావు
ఎవరినీ ఎవరూ ఏమీచేయలేని
శూన్య పరిపూర్ణ లోకాన - స్వచ్ఛ ఆకాశంలా నేను
రకరకాల ఆచ్ఛాదనల భూమినై
అనుమానపు నక్షత్రాలను - నాపై వెదజల్లుతూ నీవు
నెలవంక నవ్వులతో నేనింకా ఆలపిస్తున్నానే ఊహల్లో ఒప్పిస్తూ
నిన్ను నీవు తప్పిస్తూ ... నన్ను తప్పుకుంటూ
పూర్ణానందం కోసం అర్థించి
ఆరేడి చూడలేనితనం నీ మనసుది
కొంచెం స్వప్నం..., కొంచెం ఊహ.., అనంత దుఃఖసాగరం
అర్థంలేని దేహంలా
ఆనందమే లేని జీవితాన్ని
దీర్ఘశోకితనైతే సీతానందం
నా ఓటమి నీ గెలుపనే భ్రమానందం - నీకు బ్రహ్మానందం
అయినా దక్కనివ్వని అద్వైత శరణము
నీకే కాదు నాకూ మిగిలిన నేనంటే...
అర్థంకాక..., అర్థంకానివ్వక...
అర్థినై - అనామికనై - అసహాయినై - అపరాధినై - ఆరాధినై
కనిపించక వినిపిస్తూ - వినిపించక కనిపిస్తూ
అందరిలో జీవిస్తూ - ఒక్కదాన్నే చరిస్తూ
నైరాశ్యాన్ని కలుపుకుంటా, ఎదిరీదుకుంటా
ఉండటం కాదు జీవితం
నేనూ, నెరవేరి గమ్యం చేరడం లక్ష్యం-

***



## 49. దేహాన్ని మనసుతో ధరించినపుడు

ఇక్కడ నేను అందమైన భావాల పొదరింట
పరవశించే ఊహాలోకాలలో

ఇక్కడ నీవు సుందర అంతర్మథనాల
స్వప్నబంధాల బంధిఖానాలో

నేను పోరాడుతున్నా - కాలాన్ని జయించాలని
జీవితాన్ని నిర్మించాలని - దేహాన్ని మనసుతో ధరించాలని

నీవు పోరాడుతున్నావు - కాలాన్ని ఆపాలని
జీవితాన్ని గెలవాలని - దేహాన్ని భ్రమించాలని
అనంతమే నీ ఆరాటం - అనుభవిస్తున్న పోరాటం

నీ నీడకు నిర్వచనం - వస్తుసామగ్రిని
విషయవాంఛలకు - అర్పిస్తున్నా
నీతో నేను ప్రారంభించాను -
అంతరంగ సమూహం - నీకు వదిలేస్తూ
పరికలాలు నిన్ను లక్ష్యిస్తున్నాయంటూ
నీ స్వప్నము భక్షిస్తూ నిను సాధిస్తూ వేధిస్తూ...

రంగుల లోకపు పొంగుల్లో నీవు అలరారితవు
పద్మపత్రంలా సమకూర్చుకుంటూ...
నేను ఆశ్రితను
జీవితమంతా నిశ్చలదీపం వెలిగించే ప్రయత్నం

స్త్రీ అంటే ఆడదికాదు అని చెప్పటానికి
ప్రేమతో వేళ్తో నిమురుతున్న శరీరం
అస్థిపంజరమవుతుంది
జీవితం ఎలాగు శిథిలమయింది
ప్రేమానుభూతి శూన్యం
ప్రేమ కూడా బాధే... భయమే...
స్వార్థం తొడుక్కున్నవు

జాలరులను చేపలు వేటాడుతున్నాయి
దేహం ఒక ఎర.. స్నేహం ఒక ఎర...
విద్య ఒక ఎర... నవ్వు ఒక ఎర...
మాట ఒక ఎర...

ఒకరినొకరు వేటాడుకుంటూ – కొత్తపోరు
పర్సుతో ... బంధంలో.. నానా కంగాళీతో....
ఎరవేసే జాలరికి ఇప్పుడు చేపలు ఎరవేస్తున్నాయి
రతికార్యం తరువాత రససిద్ధిలాంటి
అనంత కార్యాలనంతరం లక్ష్యసిద్ధికోసం...



## 50. మృత్యుగుండం – ముదిగొండ

పంపకానికి ఎసైన్డ్ భూములు
బడుగు జీవితాలు ఎస్సైన్‌మెంట్

ఇక్కడ విమానాలు టవర్సను విధ్వంసం చేయవు
నల్లని అశాంతుల బాంబులు పేలవు
దేశద్రోహం ఏమీ జరగలేదు
యుద్ధోన్మాదం అసలే లేదు
మతం మిన్నాగై పడగవిప్పలేదు
ఎన్‌కౌంటర్ జరగలేదు
కోవర్టులుగా గుర్తించలేదు

అయినా మృత్యువు క్రీనీడలా
పోలీసుగుండై గుండెలో మారింది

నడుస్తున్న అగ్నిగుండం వంటి అర్భకుడు
అప్పటివరకు కంటిముందు కదిలిన శరీరం
అంతలోనే తుపాకి గుండు మింగి నిర్జీవమై
రంగుల జెండాలతో కప్పబడిన శవ రాజకీయమై
భూమి యిచ్చినా కంచె వేసుకోలేని వృద్ధుడు
భూమి మీద ఆశేలేని వృద్ధురాలు
ఎటు నుండి ఎటోపోతూ
అంతులేని జీవిత ప్రయాణంలో
రోడ్డు పక్కన లారీ ఆపుకొని

పేరు ఊరు తెలియని ధర్నా
దాపు దెబ్బతీసింది
ముదిగొండ మృత్యుగుండమై విస్ఫోటించింది
స్తూపాలు కట్టపడవు
సంతాప సభలుండవు
వీరు అమరవీరులుకారు
అమర జవానులుకారు
ఉద్యమాలేవైన పావులయ్యారు దళితులు
పల్లెల్లో తోటలో పండిన పల్లెజీవితాలు
ఎవరు? ఎందుకు? ఏం చేస్తున్నారో? తెలియని
భూమి (మృత్యువు) కౌగిలిలో ఒదిగిపోయిన అమాయకులు

***

(పోరాటంలో ఖమ్మం జిల్లా ముదిగొండ సంఘటన, 28-07-2007)



## 51. ఇప్పుడేది అవసరం..?

గూడుకోసం గోడు పేదలయి
గువ్వ గూడొదిలి ఎగిరిపోతే
గుండెనిండా పొంగిన కన్నీటి సముద్రాలే
ముదిగొండను మింగింది మృత్యువు అవతారమై
ఉద్యమాలలో విద్రోహకారులు అంటు పాలకులు
పోలీసు జులుం అంటూ ప్రతిపక్షాలు
రాయి విసిరేతనం పట్టుకున్నది భుజాలవే
మెడ మీద తల ఉంటే - సంయమనలోపమే
ఎనిమిది మంది ప్రాణాలు మింగిందని
యుద్ధవర్ణాలుకొట్టి అర్థం చెప్తుంది
ప్రాణం పోసిదే ఫలితం రక్తమని - శవరాజకీయపు వేదాంతం
ఇది దురదృష్ట సంఘటనెట్లయ్యింది
దూరపు చూపు లోపం కాదా?
ఒక్క అహంకార ప్రవర్తన కారణంకాదా?
ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలే కాదు
మానసికశాస్త్రాల, మానవత్వపు బోధనల అవసరం తెలియటం లేదా?

***

(ఖమ్మం జిల్లా ముదిగొండ పోలీసు కాల్పుల గురించి, 28-07-2007)

Kaalaanni Jayistu Nenu

Poetry



Jwalitha

నాకు నచ్చిన కొన్ని వాక్యాలు

"స్వేచ్ఛ కోసం చేసే అతివాదం కూడా సుగుణమే,

న్యాయం కోసం చేసే మితవాదం కూడా దుర్గుణమే"

- ఆకలి కడుపుకు సిద్ధాంతాలుండవు.

- ఆశలు మాత్రమే అవకాశాలను కల్పించవు.

- స్పష్టమైన లక్ష్యాలు మాత్రమే మనిషిని గమ్యంవైపు నడిపిస్తాయి.

